ఉదయం ...

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
మంగళవారం
24-9-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

సంపుటం : 61
సంచిక : 172
పుటలు : 4
వెల : 25 పైసలు

ఆంధ్ర పత్రిక చందా వివరాలు

విడి పత్రిక —	రు. 0-55	పైసలు
	విజయు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరములకు —	రు. 28-60	31-20
ఆరు మాసములకు —	రు. 14-30	15-60
మూడు మాసములకు —	రు. 7-15	7-80

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆరబ్ దేశాలు చమురుధర తగ్గించకుంటే వినాశనకర పరిణామాలు : ఫోర్డ్ హెచ్చరిక

హరిజనులపై అత్యాచారాలకు అక్టోబర్ 1న నిరసన: సి. పి. ఐ. కార్యక్రమం

విజయవాడ, సెప్టెంబరు 23: హరిజనులు తదితర వెనుకబడిన కులాల వారిపై జరుగుతున్న అత్యాచారాలను ఖండించేందుకు అక్టోబర్ ఒకటవ తేదీన "నిరసన దినం" పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సి. పి. ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు దేశమంతటా గల తమ పార్టీ శాఖలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజేశ్వరరావు నేడిక్కడొక పత్రికా ప్రకటన చేస్తూ, అక్టోబర్ ఒకటవ తేదీన బహిరంగ సభలు, ప్రదర్శనలు జరపాలని, ముఖ్య మంత్రులకూ ప్రధాన మంత్రికి వినతిపత్రాలను సమర్పించాలని ఆదేశించారు.

వినతిపత్రాలలో ఈ క్రింది కోర్కెలు ఉండాలని ఆయన పేర్కొన్నారు—హరిజనులపై అత్యాచారాలకు స్వస్తి చెప్పడానికి ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవాలి. సాంఘికదమన బాండ విషయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి, పర్యవేక్షణ చేయడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి. హరిజనులను, తదితర వెనుకబడిన కులాలవారిని సాంఘికంగా బహిష్కరించడాన్ని శిక్షార్హమయిన నేరంగా ప్రకటించాలి.

జెట్రాయిట్, మిచిగన్, సెప్టెంబరు 23: చమురును ఉత్పత్తిచేసే పశ్చిమాసియా దేశాలు ధరలు తగ్గించడానికి నిరాకరించినా, తమ పనరులను వాటిపై ఆధారపడే దేశాలతో పంచుకోవడానికి నిరాకరించినా "వినాశనకరమయిన పరిణామాలు" సంభవించగలవని అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ నేడు హెచ్చరించారు.

ప్రసంగ యింధన వ్యవహారాల సహాయకుడితో ప్రసంగిస్తూ, ప్రసంగ వస్తు విషయాలను కృత్రిమంగా కట్టివేయడం, పక్షీకరించడం జరిగి ఆ పరిస్థితి తమ విధానాలను శాసించడం రేపటి భవిష్యత్తును నిర్ణయించడం జరిగే స్థితిని సార్వభౌమ్య ప్రతిపత్తి గల దేశాలు అనుమతించ జాలవని ఆయన స్పష్టంచేశారు.

ప్రకృతి ప్రసాదించిన వాటిని మూలధనా ప్రయోజనం కోసం యితర దేశాలతో పాలు పంచుకోవడానికి అంగీకరించకపోతే సంభవించగల నష్టం నిస్తృతిని రేపా వినాశకర పరిణామాల అంతాన్ని ఎవరయినా వూహించగలరు అని ఆయన అన్నారు.

అయితే తాను ఆశావాదులనని, సంఘర్షణ ప్రమాదాలు ఎంత స్పష్టంగా కనిపిస్తున్నాయో సహకార ప్రయోజనాలు కూడా అంత స్పష్టంగాను కనిపిస్తున్నవని ఆయన పేర్కొన్నారు.

చమురును రాజకీయ ఆయుధంగా వినియోగించడాన్ని ఖండిస్తూ బహుళరాజ్యసమితి సర్వ సభనిని సభలో ఆయన తీవ్రమయిన ప్రసంగం చేశారు. అది జరిగి వారం రోజులు తిరక్కముందే నేడు ఈ ప్రసంగం చేశారు. ఇంత తీవ్ర పదజాలంతో ఆయన యిదివరకెన్నడూ ప్రసంగించలేదు.

—:o:—

భద్రాచలానికి వరదల నుంచి రక్షణ

భద్రాచలం, సెప్టెంబరు 23 : భద్రాచలం పట్టణాన్ని వరదల ప్రమాదంనుంచి కాపాడడానికి 36 లక్షల రూపాయల ఖర్చులో చేపట్టిన పథకం వచ్చే సంవత్సరాంతానికి పూర్తి అవుతుందని ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా నీటి వనరులమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు నిన్నఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

పగిడేరాగుడిజర్వాయర్ పథకంఅయిదవప్రణాళికాకాలంలోపూర్తి కాగలదని ఆయనతెలిపారు.

పారిశ్రామికవేత్తగా మారిన సోడాల వ్యాపారి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 : అంతరంగిక భద్రతా చట్టంక్రింద నిన్న ఇక్కడ అరెస్టు అయిన ఇద్దరిలో ఒకవ్యక్తి, దేశంలో విదేశీమారకద్రవ్యం దొంగ వ్యాపార రంగంలో కీలకమయిన వారిలో ఒకరని పోలీసులు తెలియజేశారు. ఆ వ్యక్తిపేరు హాకీసింగ్ గ్రోవర్. బంగారం దొంగరవాణా వ్యాపారం నిర్వహిస్తున్నవారిలో అతడు ప్రముఖుడు. పెక్కు విదేశీ బ్యాంకులలో అతడికి ఖాతాలు వున్నాయని పోలీసులు చెప్పారు.

క్రయిమ్ బ్రాంచి అధికారులు గ్రోవర్‌ను 1973 జనవరిలో ఒకసారి అరెస్టుచేసి 1.5 లక్షల రూపాయల నగదును, దొంగ సంతకాలు చేసిన విదేశీ బ్యాంకు డ్రాఫ్టులను వశపరచుకొన్నారు. బసాస్‌లో బ్యాంకి డ్రాఫ్టుల పోర్జరీ కేసు సందర్భంగా అతడికోసం గాలిస్తున్నారు. గ్రోవర్ మొదట సోడా బడ్డీ యజమానిగా వుండేవాడు. సోడాలు అమ్ముకొనే వాడల్లా ఇప్పుడు రెండు ఫ్యాక్టరీలకు, లెక్కలేనన్ని టాక్సీలకు యజమానిలయినాడు. చాణక్యపురిలో మోల్కా మార్కెట్‌లో అతనికి అత్యాధునికమయిన భవంతి వున్నది. పోలీసులు దొంగరవాణా కేసుల సందర్భంగా గ్రోవర్‌ను నిన్న అతడి గృహంలోనే అరెస్టుచేశారు.

బంగ్లాదేశ్‌లో క్షామం : ఢాకాకు 5 లక్షలమంది అన్నార్తుల చేరిక

ఢాకా, సెప్టెంబరు 23 : ఇటీవలి వరదలు కారణంగా, బంగ్లాదేశ్‌లో తీవ్రతరమవుతున్న పరిస్థితులు నిర్వచడంతో, దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వేలాదిమంది ప్రజలు ఆహారం కోసం ఢాకాకు ప్రవాహంగా వస్తున్నట్టు, "ఫ్రైడే ఫోల్" దినపత్రిక పేర్కొంది.

ఢాకాకు దాదాపు ఐదులక్షలమంది అన్నార్తులు వచ్చారని, వీరు రైల్వే ప్లాట్‌ఫారంపైన, పార్కులలోను, ఫుట్‌పాత్‌లపైన నివాసం చేస్తున్నారని ఈ పత్రిక చిత్రాలతో సహా ప్రచురించింది. ప్రతిరోజూ లక్షలివాపులు సంభవిస్తున్నట్టుకూడా ఈ పత్రిక పేర్కొంది.

ఇది ఇలా ఉండగా, దేశవ్యాప్తంగా గంజి కేంద్రాలను వెంకట్లవలసిందని ప్రధాన మంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ నేడు అమెరికాకు బయలుదేరి వెళ్లేముందు ఉత్తర్వు చేశారు.

స్వేచ్ఛా మార్కెట్‌లో అసలు బియ్యం కనిపించడంలేదని, ధర నిరాటంకంగా పెరిగిపోయిందనీ, గ్రామాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నదనీ "సంబంద్" వార్తా పత్రిక పేర్కొంది. ఈ బియ్యంధరను తగ్గించడానికి అత్యవసర చర్యలు తీసుకోవాలని ఆహార శాఖ నిర్ణయించినట్టు, తెలుస్తోంది.

భారీ ఎత్తున అక్రమ నిల్వలు చేసినందున పరిస్థితి విషమించిందని అధికారవర్గాలవారు పేర్కొన్నారు.



"ఎంతకాలం యిలా సబ్బు లేకుండా పీచుతో స్నానం చెయ్యమంటారూ ?"

"జనతా పబ్బు బజార్లలోకి వచ్చేంతవరకూ !"

ముజిబుర్ రెహమాన్ న్యూయార్క్ పయనం

ఢాకా, సెప్టెంబరు 23 : బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ నేడిక్కడ నుంచి న్యూయార్క్ బయలుదేరి వెళ్లారు. ఈయన అమెరికాలో పర్యటిస్తారు. సమితి సర్వప్రతినిధి సభలో ఈ నెల 25వ తేదీన ప్రసంగిస్తారు.

బంగ్లాదేశ్ శాంతి, సహజీవన విధానాలను విశదీకరించడానికే తాను ఈ పర్యటన కార్యక్రమం పెట్టుకున్నానని తాను వాషింగ్టన్ వెళ్లి అధ్యక్షుడు ఫోర్డ్‌ను కలుసుకుంటానని, జరాక్‌నుకూడా వందర్శిస్తానని ఆయన తెలిపారు.

అప్లిచే నౌక అధికారులకు బెయిల్

బొంబాయి, సెప్టెంబరు 23 : రు. 85.5 లక్షల విలువగల సరకును అక్రమ రవాణాచేసిన అప్లిచే నౌక క్యాప్టెన్‌ను, చీఫ్ ఆఫీసర్‌ను జామినుపై నేడు విడుదలకు ఉత్తర్వు చేశారు. ఒక్కొక్కరు ఏడులక్షల రూపాయలకు పూచీ ఇవ్వవలసివుంది. ఈ అధికారులు తైవాన్‌కు చెందినవారు.

సీమస్ పుస్తకం, గుర్తింపుకార్డులు కస్టమ్స్‌వారికి దత్తం చేయవలసిందిగా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

భారీ ఎత్తున దొంగరవాణాసరకు, అప్లిచే నవుక ఆగస్టు 28 న బొంబాయికి చేరింది. పత్రాలు, టేపు రికార్డులు, విలాస వస్తువులు ఉన్నాయి. ఈ వస్తువులను పది రోజులు తనిఖీచేసి అధికారుల పట్టుకున్నారు.

తాము ఆగస్టు ఆరున నౌక బాధ్యతను స్వీకరించామని, అందులో సరకుల వివరం తమకు తెలియనది ఆగస్టు మూడవతేదీ ఆరవతేదీలలో సరకు నౌకలో చేర్చారని క్యాప్టెన్ యెంగ్‌హాన్‌సింగ్, చీఫ్ ఆఫీసర్ హేకంపులు చెప్పారు.

మైసూరుమాజీమహారాజా వడయార్ అకాలమరణం

బెంగుళూరు, సెప్టెంబరు 23: మైసూరు మాజీసంస్థానాధీశుడు శ్రీ జయచామరాజేంద్ర వడయార్ నేటి ఉదయం తమ రాజభవనంలో మరణించారు. వూపిరితిత్తులకు సంబంధించిన న్యుమానియాతో బాధపడుతున్న శ్రీ వడయార్ నేటి ఉదయం 9.20 గంటలకు గుండెడెబ్బతినిపోగా చనిపోయారు. ఆయన వయసు 55 సంవత్సరాలు. శ్రీ వడయార్ ఆరోగ్య పరిస్థితి నిన్నరాత్రి బాగా పాడ్డు పోయాక క్షీణించిందిగాని ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు ఆయన కోలుకుంటారనే భావించారు. శ్రీ వడయార్ అస్వస్థతను గురించి ఎన్న ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ నిన్నరాత్రి రాజభవనానికి హుటాహుటిని వెళ్లి అర్ధరాత్రివరకు అక్కడే వున్నారు.

మహారాణి, ఆమె సలుగురు కుమార్తెలు, కుమారుడు శ్రీ వడయార్ శయ్య పక్కనే వున్నారు.

నేటి రాత్రి మైసూరులోని ఆయన పూర్వీకుల స్మశానంలో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని శ్రీ అర్స్ ప్రకటించారు. మహారాజా మృతివార్త తెలియగానే రాష్ట్ర గవర్నర్ శ్రీ సుఖాడియా హుటాహుటిన రాజప్రాసాదానికి వెళ్లారు. ముఖ్య మంత్రి, ఇతర మంత్రులతోబాటు ఆయన కూడా అంత్యక్రియలకు హాజరవుతారు.

శ్రీ వడయార్ మృతివార్త తెలియగానే శోక సంతప్తులయిన అశేష ప్రజానీకం, రెజిస్టర్లు, పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు రాజప్రాసాదంకువచ్చారు. ప్రాసాదం ద్వారాల వెలపల పురుషులు, స్త్రీలు పెద్ద వంఖ్యలో గుమికూడారు.

ధవళ వస్త్రాచ్ఛాదితమయిన కీర్తిశేషుని బవుతికకాయాన్ని స్ట్రెచ్చర్‌మీద కారువద్దకు తీసుకువచ్చినప్పుడు ప్రజా సమూహం "జయచామరాజ వడయార్‌కి జై" అని దిక్కులు పిక్కటిల్లేట్లు హర్షధ్వానాలుచేశారు. పోలీసుల పీడ్కోలు వందనంసమర్పించిన తర్వాత కారు మెల్లగా ప్రాసాదంనుంచి కదలింది, ప్రాసాదం ఆవరణనుంచి వారు బయటికి రావడానికి దాదాపు అరగంట పట్టింది. శ్రీ వడయార్ బవుతికకాయాన్ని మైసూరు తీసుకు వెడుతున్నారు.

మాజీ మహారాజా స్మృతిచిహ్నగా సూచకంగా నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల మూసివేతకు ఉత్తర్వులు జారీ అయినాయి.

ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సెలవులు సంగానికి దించబడ్డాయి.

సిటీ మార్కెట్‌లో దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి.

అర్స్ సంతాపం

ముఖ్యమంత్రి శ్రీ అర్స్‌కు శ్రీ వడయార్ చాలా సన్నిహితుడయిన మిత్రుడు. ఆయన మృతి శ్రీ అర్స్‌ను చాల కలవర పెట్టినట్లు కనిపించింది. శ్రీ వడయార్ వంటి వ్యక్తిని మరలా చూడడం కష్టమని ఆయన అన్నారు. శ్రీ వడయార్ కొంతకాలంగా అస్వస్థతలుగా వున్నప్పటికీ ఇంత త్వరగా ఆయన మరణిస్తారని అనుకోలేదని శ్రీ అర్స్ పేర్కొన్నారు.

శ్రీ వడయార్ బవుతికకాయం వుంచినకారు రాజప్రాసాదంనుంచి వెళ్లేముందు బవుతికకాయంపై పెక్కు పుష్పగుచ్ఛాలు, పూలదండలు వుంచబడ్డాయి. బవుతికకాయం నొసటిపై కుంకుమ, విభూతి వుంచబడ్డాయి.

శ్రీ వడయార్ 1919 లో జన్మించారు. ఆయన గొప్ప పండితుడు. సంగీతం, గుర్రపుస్వారీ, టెన్నిస్, వేట ఆయనకు ప్రీతిపాత్రమయిన విషయాలు. ఆయనవద్ద పాశ్చాత్య సంగీతపు రికార్డులు అసంఖ్యాకంగా వున్నాయి.

మైసూరు సంస్థానం భారత్ యూనియన్‌లో విలీనం అయిన వెంటనే ఆయన మైసూరు రాజప్రముఖ్ అయ్యారు. ఆ తర్వాత ఆయన మద్రాసు గవర్నర్‌గా పని చేశారు.

ఆయన పూర్వీకుల కాలంతో పాలే ఆయన పాలనలో కూడా ప్రభుత్వ నిర్వహణలో ప్రజా ప్రతినిధులు పాల్గొనేవారు. మహాత్మాగాంధి ఆయన పాలనను "రామరాజ్యం"గా వర్ణించారు. బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని కాంగ్రెస్ పార్టీ 1947లో పిలుపివ్వగా ఆ వెంటనే ఆయన అధికారాన్ని ప్రజల హస్తగతం చేశారు. ఆయన ఏడు సంవత్సరాలు మాత్రమే రాజ్యపాలన చేశారు.

భారతీయతత్వశాస్త్రం, సంస్కృతిపై ప్రసంగాలు చేస్తూ ఆయన పలుమార్లు ప్రపంచంలోని దాదాపు అన్ని ప్రాంతాలలోను పర్యటించారు. భారత వన్యమృగ సంరక్షణ సంఘానికి ఆయన అధ్యక్షుడు. వన్యమృగ పరిరక్షణకు ఆయన ఎన్నో చర్యలు తీసుకున్నారు.

శ్రీ వడయార్‌కు యిక్కడ, పూటీలోను, మైసూరులోను మొత్తం మూడు ప్రాసాదాలున్నాయి. ఆయన భవంతులను గురించి, ఆయనకున్న పాలాలను గురించి సంస్థానం కాంగ్రెస్ పెద్ద వివాదం లేవదీసింది. సౌందర్య విలసితమయిన మైసూరు పాలెస్‌ను మ్యూజియం ఏర్పాటుకుగాను ఒక ట్రస్ట్‌కు అప్పగించాలని ఆయన నిశ్చయించుకున్నారు. దానికి సంబంధించి పత్రాలు ఖరారయ్యేలోగా ఆయన మరణం సంభవించింది.

వి. వి. గిరి జోహార్లు

శ్రీ జయచామ రాజేంద్రవడయార్ వీన్న వయస్సులోనే మరణించడం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్న ప్రస్తుత తరుణంలో ఆయన మరణించడం వల్ల కర్ణాటక ప్రజలకేగాక, యావత్ దేశానికి తీరనిలోటు సంభవించిందని మాజీరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కీర్తిశేషుని కుమారుడయిన శ్రీ శ్రీకాంత్ దత్త వడయార్‌కు పంపిన సంతాప సందేశంలో పేర్కొన్నారు. కీర్తిశేషుని కుటుంబ సభ్యులకు ఆయన తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

రు 60 కోట్ల మేరకు సుగంధ ద్రవ్యాల ఎగుమతులు

కొచ్చిన్, సెప్టెంబరు 23 : ఏలకుకాయలు సహా సుగంధ ద్రవ్యాల ఎగుమతి 1974—75 సంవత్సరానికి 60 కోట్ల రూపాయల మేరకు లక్ష్యంగా ఉండాలని కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఆర్. తిరుమలై సూచించారు.

ఎక్కువ యూనిట్ విలువ సంపాదించడానికి నాణ్యతగల సరకును ఎగుమతి చేయవలసిన అవసరాన్ని సుగంధ ద్రవ్యం వ్యాపారులకు శ్రీ తిరుమలై వివరించారు. 1973—74 సంవత్సరంలో భారతదేశం రు. 54 కోట్ల విలువగల సుగంధ ద్రవ్యాల ఎగుమతి చేసింది.

అమ్మకాల పెంపుదల కార్యక్రమాల పరిశీలనకు విదేశాలలో పర్యటించడానికి ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని సుగంధ ద్రవ్యాల ఎగుమతి అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ టి. తంగనాథసేట్ సూచించారు.

—:o:—

కామరాజ్ పట్ల సంస్థా టి. ఎన్. సి. సి. పూర్తి విశ్వాసం

మద్రాసు, సెప్టెంబరు 23 : తమిళనాడులో కాంగ్రెస్, సంస్థా కాంగ్రెస్ సంబంధాలు దానికి సంబంధించిన విషయాల నిర్ణయాన్ని శ్రీ కామరాజ్ విచక్షణకు వదలివేయాలని తమిళనాడు సంస్థా కాంగ్రెస్ సంఘం నిన్న నిర్ణయించింది.

నిన్న జరిగిన సమావేశానికి శ్రీ కామరాజ్ కూడా హాజరయ్యారని, వివిధ వర్గాలనుంచి తమకు తెలియవచ్చిన భావాలనుంచి పరిస్థితి పట్ల తమ అంచనాను ఆయన తెలియజేశారని టి. ఎన్. సి. సి. అధ్యక్షుడు శ్రీ రామచంద్రన్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

పాండిచేరి, కోయంబత్తూరు ఎన్నికల్లో కుదుర్చుకున్న పరిమితి అవగాహనను పాడిగించాలని సభ్యులు కోరారా అని ప్రశ్నించగా, తగు సమయంలో శ్రీ కామరాజ్ తీసుకునే నిర్ణయాల పట్ల సంస్థా కాంగ్రెస్ పూర్తి విశ్వాసం వుంచిందని ఆయన అన్నారు.

సంస్థా కాంగ్రెస్‌ను పటిష్టంచేయడానికి చర్యలను తీసుకుంటూనేవున్నామని, ప్రస్తుతం పున్న అయిదు లక్షల సభ్యత్వాన్ని అక్టోబరు 2 నుంచి నవంబర్ 14 వరకు ఉద్యమం నడిపి రెట్టింపు చేయాలని నిన్నటి సమావేశంలో నిర్ణయం జరిగిందని ఆయన వివరించారు.

ప్రభుత్వం అనుసరించే లోపభూయిష్టమయిన విధానాలవల్ల సంభవించిన ఆహార ధాన్యాల పెరిగిన ధరలను వెంటనే తగ్గించడానికి చర్యలు తీసుకోవడంలేదు కాబట్టి ప్రజాందోళన ప్రారంభంకాగలదని హెచ్చరిస్తూ సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఫెర్నాండెజ్‌పై బీహార్ ప్రభుత్వం నిషేధాజ్ఞ

పాట్నా, సెప్టెంబరు 23 : బీహార్ రాష్ట్రాన్ని వదలి వెళ్లిపోవలసినదిగా అఖిల భారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు బీహార్ ప్రభుత్వం నిన్న మాంఘీర్ జిల్లాలోని బమూయిలో ఉత్తర్వు జారీ చేసింది. ఆరుగురు కారులో పాట్నాకు తీసుకువచ్చి, నిన్నరాత్రి తుఫాన్ ఎక్స్‌ప్రెస్‌లో రాష్ట్రం బయటికి పంపివేశారు.

తన దేశంలో స్వేచ్ఛగా సంచరించడాన్ని ఈ ఉత్తర్వు నిరోధిస్తున్నందున, దానిపై కోర్టుకు వెళ్లదలచినట్లు శ్రీ ఫెర్నాండెజ్ ఒక ప్రకటన చేశారు.

శ్రీ జయప్రకాష్ ఆహ్వానంపై ఆయన కలిసికొనడానికి శ్రీ ఫెర్నాండెజ్ ఈనెల 20న పాట్నా వచ్చారు. కాని శ్రీ జయప్రకాష్ పర్యటనకు వెళ్లిపోయారు.

న్యాయమూర్తుల, న్యాయవాదుల మధ్య సత్సంబంధాలు : శ్రీ రే విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23 : సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సుప్రీం కోర్టు న్యాయమూర్తి, శ్రీ పి. జగన్మోహనరెడ్డి చిత్రపటాన్ని నేడు ఆవిష్కరించారు.

న్యాయమూర్తులు,న్యాయమూర్తులు మధ్య స్నేహపూర్వకత వాతావరణం ఉండవలసిన అవసరాన్ని ప్రధానన్యాయమూర్తి శ్రీ రే తమ ప్రసంగంలో వివరించారు. న్యాయవాదులు సంప్రదాయాన్ని పాటించాలని సేవాభావంతో పనిచేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. వేణుగోపాల్ రెడ్డి అభినందనలు స్వాగతం చెప్పారు.

న్యాయమూర్తులు ఒక హైకోర్టు నుంచి మరొక హైకోర్టుకు బదిలీ చేయాలన్న లా కమిషన్ సిఫారసును అమలు పరచవలసిన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తుల అధ్యక్షత సభను వివరించారు.

...తులు బహుళరాష్ట్రీయ సంఘం కన్వీనర్ శ్రీ టి. ఆనందరావు స్వాగతం చెప్పారు. శ్రీ జగన్మోహనరెడ్డి గుణ విశేషాలను ప్రస్తుతించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. వేటూరిరెడ్డి చిత్రపటాన్ని స్వీకరించారు. న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి హైకోర్టు పేరు ప్రతిష్ఠల పెంపొందించిన వ్యక్తి అని శ్రీ వేటూరిరెడ్డి పేర్కొన్నారు. ప్రతివారిలోను సత్సంబంధాలు కలిగివర్తిస్తారని ఆయన అన్నారు.

—:o:—

ఆఫ్ఘనిస్థాన్‌కు పాక్ రహస్య సంస్థ బెదరింపు

దాకా, సెప్టెంబరు 23 : ఢాకాలోని ఆఫ్ఘనిస్థాన్ రాయబార కార్యాలయాన్ని ప్రేల్చివేస్తామని, సిబ్బందిని హత్యచేస్తామని, 'జాస్ట్ న్యూస్ లెటర్' అనే రహస్య సంస్థ బెదరించినట్లు 'ఇత్తెఫాక్' దినపత్రిక నేడు పేర్కొంటోంది.

ఆఫ్ఘనిస్థాన్‌లో నివసించుచుండిపున్న పాక్ పౌరుల సిబ్బందిని వెంటనే విడుదలచేసి వెనక్కి పంపాలని, పాక్ వ్యతిరేక ప్రచారాన్ని నిలిపివేయాలని, ఫుట్‌బాల్ టోర్నమెంటు ఆడే పరదాలను హెచ్చరిస్తూ ఈ రహస్య సంస్థ ఆఫ్ఘన్ అధ్యక్షుడి ఆఫ్ఘన్ దౌత్య ప్రతినిధికి లేఖ పంపింది.

ధర్మకర్తల సంఘం అధ్యక్షునిగా శ్రీ కె. వి. కృష్ణమూర్తి ఎన్నిక

19వ తేదిన జరిగిన శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల సంఘం సమావేశంలో ద్రోణాచలం వాస్తవ్యులు శ్రీ కొటికి వెంకట కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ధర్మకర్తల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. శ్రీ కృష్ణమూర్తి పేరును శ్రీ కె. వి. రమణయ్య (మంచిర్యాల) ప్రతిపాదించగా శ్రీ వో. వి. రమణయ్య (మార్కాపురం) బలపరిచారు.

లోయత దేవస్థానం కార్య నిర్వహణాధికారి శ్రీ కె. వేషారావు ధర్మకర్తల సంఘం సభ్యులుగా నియమితులయిన శ్రీయుతులు కె. వి. కృష్ణమూర్తి, ఎ. దశరథరామిరెడ్డి (కాళహస్తి) గంట్లాసనూర్యనారాయణ(విజయనగరం)మేర్ల వీరయ్యచౌదరి(తాళ్లరేవు) బండారువంద్రమపు ఈశ్వరరావు (వరంగల్), ఒ. వి. రమణయ్య, శ్రీ కాశిన వెంకటరత్నం (బండారులంక), శ్రీశైలం (హైదరాబాద్), కె. వి. రమణయ్య, కలవ సూర్యనారాయణ, (హైదరాబాద్), శ్రీమతి రాణి సుందరమ్మణి (పుంగనూరు) గార్లచేత ప్రమాణస్వీకారం చేయించారు.

ఆంధ్రప్రదేశ్ వీరశైవ మహాసభ తరపున శ్రీ ముద్దా వీరమల్లప్ప ధర్మకర్తలకు సన్మానం చేశారు.

సిబ్బంది సన్మానం

ధర్మకర్తల సంఘం సభ్యులను దేవస్థానం సిబ్బంది సన్మానించారు. సభకు శ్రీ కె. వి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ బుచ్చిబాబు సన్మానపత్రం సమర్పించారు. ఉద్యోగుల సాధక బాధకాలను నివారించడానికి తాము శాయశక్తులా కృషిచేయగలమని ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు, సభ్యులు వాగ్దానం చేశారు. (స్వ. వి.)

భద్రాచలం, యాదగిరిగుట్ట, బెంగుళూరులకు బస్సు సర్వీసుకు అనుమతి : శ్రీశైల దేవస్థానం ధర్మకర్తలసంఘం విజ్ఞప్తి

మార్కాపురం, సెప్టెంబర్ 23 : శ్రీశైలం దేవస్థానం కొత్త ధర్మకర్తల సంఘం తొలి సమావేశం శ్రీ కొటికివెంకట కృష్ణమూర్తి అధ్యక్షతన శ్రీశైలంలో జరిగింది.

భ్రమరాంబాదేవికి వజ్రాలుపొదిగిన స్వర్ణ కిరీటాన్ని తయారు చేయించాలని ధర్మకర్తల సంఘం తీర్మానించింది.

శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, ఉప రాష్ట్రపతి శ్రీ జత్తిని ఆహ్వానించాలని నిర్ణయించారు.

శ్రీశైలం నుంచి హైదరాబాద్ మీదుగా యాదగిరి గుట్టకు, విజయవాడ మీదుగా భద్రాచలానికి కడపమీదుగా బెంగుళూరుకు బస్సులను నడుపుకోడానికి రూట్లనుమంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించారు.

కృష్ణా జలాల సమస్య చర్చకు శాసనసభ సమావేశం: శ్రీరాములు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23 : కృష్ణా జలాల వివాదం పై ట్రిబ్యునల్ యిచ్చిన అవార్డును సమగ్రంగా చర్చించి తీసుకోదగు చర్యలను తెల్పుకోవడానికి శాసన సభను వెంటనే సమావేశపరచాలని శాసన సభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు పత్రికా ప్రకటనద్వారా పేర్కొన్నారు.

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తరువాత కృష్ణా జలాల వివాదాన్ని తిరుగదోడడానికి తాము వ్యతిరేకమని ముఖ్యమంత్రి అన్నారని సదరువుడేకంటే ట్రిబ్యునల్ కేటాయించిన నీటిని బాగా వినియోగించుకోవడం మంచిదన్న అభిప్రాయం తాముకలిగి వున్నామని ముఖ్యమంత్రి అన్నారని శ్రీ శ్రీరాములు వివరించారు. సమస్య తీవ్రతను వారు విస్మరిస్తున్నారా లేక రాష్ట్ర ప్రయోజనాలకు చిట్టుకునే చెడదను తక్కువగా అంచనా వేస్తున్నారా అని అన్నారు. ఏది ఏమయినా లుంది పార్టీ సమస్యకాదని, రాష్ట్రమొత్తం ప్రయోజనానికి సంబంధించినదని అన్నారు.

కృష్ణా, పెన్నా నదీజలాలను మరో యేడాదిలోగా ప్రయోజనకారులు సమకూర్చుకోగలం (ఇవ్వలేరు అని) తెల్పుచేదని శ్రీ శ్రీరాములు పేర్కొన్నారు. సరాసరిగా మనం కట్టుతెరచుకునివేయుకపోతే తరువాత చేసేదేమి లేదన్నారు.

కృష్ణాడెల్టాప్రాంత దాదాపు 12.50 లక్షల ఎకరాల సాగుకు 210 టిఎంసి ఘనపుటడుగులనీరు కావలసివుంది. అయితే ట్రిబ్యునల్‌వారు దానిని 181 టిఎంసి ఘనపుటడుగులుగా లెక్కచేశారు. ట్రిబ్యునల్ అవార్డును అంగీకరిస్తే అది వాస్తవంలో అనుభవంలోకి వచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో హెచ్చరించారు.

కె. సి. కాలువపైన కర్నూలు—కడప జిల్లాలో మీడు లక్షల ఎకరాలు సాగు అవుతోంది. 50 టిఎంసి ఘనపుటడుగుల నీరు కావలసి వుంది. ట్రిబ్యునల్ వారు దీనిని 40 శతకోటి ఘనపుటడుగులుగా అంచనా వేశారు.

తుంగభద్రపై ఏ రిజర్వాయర్ నిర్మించినా పై అవసరాలకు నీరు సమృద్ధిగా వుండేలా సర్‌ఆర్థర్‌కాటన్, కోస్లా సంఘం సిఫారసు చేశారు.అయితే ఈ సంఘం కాలువకు నీరు విడుదలకు నిర్దిష్టమైన ఉత్తర్వులు యివ్వలేదన్నారు.

తుంగభద్ర—ఎగువ—దిగువ కాలువల విషయంలో కూడా నిర్దిష్టమైన సూచనలు చేయడం జరుగలేదన్నారు.

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు నీరు చేరడం ఎగువ నుంచి వచ్చే దానిపై ఆధారపడి ఉంటుంది. ఆంధ్రప్రయోజనాల పరిరక్షణకు మహారాష్ట్ర—కర్ణాటకలో నిర్మించనున్న రిజర్వాయర్‌లపై ఆంక్షలు—మార్గదర్శక సూత్రాలు ట్రిబ్యునల్ అవార్డులో వివరించలేదన్నారు. వారి అవసరాలకు మించి మహారాష్ట్ర, కర్ణాటక రిజర్వాయరులు

(మిగతా రెండవ పేజీలో)

దిబ్రుఘర్ శివార్లలో బ్

గంటల పంచాంగం

శ్రీఆనందనామ సం. నిజభాద్రపద శు. నవమి

1974వ సం. సెప్టెంబరు24మంగళవారం
మంగ : శు. నవమి : రా. 3.51, పూర్వాషాడ : తె. 5.15, శేషవర్జ్యం : వ. 1.10 మొదలు 2.57 వరకు.

1974వ సం. సెప్టెంబరు 25 బుధవారం
బుధ : శు. దశమి : 24.00, ఉత్తరాషాడ : 24.00, వర్జ్యం : వ. 2.15 మొదలు 4.03 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవరి యప్రియము తన మనంబునకగు దా
వారులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీఆనందనామ సం. నిజభాద్రపద శు. నవమి
మంగళవారం

మంత్రివర్గం విస్తరణ

—:o:—

ఏప్పటినుంచో జరుగుతుందనుకున్న ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ జరిగింది. మంత్రులు కాబోయేవారి జాబితా ఆశ్చర్యం కలిగించేట్లుగా లేదు. ముఖ్యమంత్రి వివిధ వర్గాలవారిని సంతృప్తిపరచటానికి ప్రయత్నించి వీలయినంతవరకు కృతకృత్యులయ్యారనిపిస్తుంది. రాజకీయాలలో కొందరిని వదిలి ఏర్పాట్లు ఏవయినా చేసుకొనటం కష్టం. ఈ యదార్థాన్ని శుద్ధితో కృషి చేస్తారని ఆంధ్రుర్తించి ఇటువంటివారికి దగ్గిరగా ప్రదేశ్ ప్రజలు ఆశిస్తున్నారు.

ఉండేవారికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వటం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాలే కాక జిల్లాలు కూడా ముఖ్యమైనవికనుక ఎందరు ఏ జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తున్నారన్న ప్రశ్న కొంతవివాదాస్పదంగా ఉండే సమాధానాలని తెచ్చేట్లుగా ఉండవచ్చు. క్రమంగా తక్కిన జిల్లాలకన్నిటికికూడా తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని అనుకొనాలి. తక్కిన రంగాలలో వలెనే రాజకీయ రంగంలో కూడా కొన్ని జిల్లాలవారు ప్రముఖ పాత్రలు వహిస్తూ ఉంటారు. ఇటీవల జరిగిన ఉద్యమాలు దీనిని తెలుపుతాయి. కాంగ్రెసు పార్టీ యొక్క రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి సన్నిహితంగా ఉన్నప్పుడు మంత్రివర్గ నిర్మాణం పెద్దసమస్య కాకూడదు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ విషయంలో కొంత ఊహాగానం జరిగింది. చివరికి వెలువడిన జాబితా రాష్ట్ర నాయకత్వం ఇష్టాను సారమే కేంద్రంలోవారు మంత్రివర్గ విస్తరణకి అంగీకరించినట్లు సూచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పెద్ద రాష్ట్రం కనుక పెద్ద మంత్రివర్గం ఉండటంలో ఆశ్చర్యంలేదు. పెద్ద మంత్రివర్గం ఉన్నప్పుడు పరిపాలన మెరుగుపడటానికి వీలు ఉంది. వ్యవసాయం, పరిశ్రమలు — వీటిని అభివృద్ధి చెయ్యటానికి మంత్రివర్గం పూనుకొనాలి. పరిపాలన మొత్తం మీద బాగుపడితే ఇది కూడా బాగుపడకతప్పదు. ''పోర్టుఫోలియో''లు స్థిరపడిన తరువాత కొత్తవారికీ, పాతవారికీ కూడా తమ విధులని నెరవేర్చుకొనటానికి అవకాశాలు అధికం అవుతాయి. రాష్ట్రం అభివృద్ధి కోసం అన్ని వర్గాల వారూ చిత్తశుద్ధితో కృషి చేస్తారని ఆంధ్ర ప్రజలు ఆశిస్తున్నారు.

మంత్రివర్గ విస్తరణవల్ల ప్రజలపై అదనపు భారం: విశాఖ వర్గాల విమర్శ

విశాఖపట్నం, సెప్టెంబరు 23 : మరో పదిమంది మంత్రులకు స్థానం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గాన్ని విస్తరించారన్న వార్త విశాఖపట్నంలో రాజకీయేతర వర్గాల వారికి బాధకలిగించింది. ఆర్థిక పరిస్థితిని పటిష్టం చేసుకోవటానికి పొదుపు అవసరమని ప్రధాన మంత్రి ఉద్బోధిస్తూన్న సమయంలో రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించి, ప్రజలపై అదనపు భారాన్ని వేయడం భావ్యం కాదని వీరు అంటున్నారు.

అపార ధాన్యాల కొరత, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మొదలైన సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణ శ్రద్ధచూపవలసి ఉన్నదని, కాగా మంత్రివర్గం విస్తరణవల్ల పార్టీ స్థాయిలో రాజకీయ తగాదాలను పరిష్కరించ వీలవుతుందేమో కాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాబోవని వీరు వాదిస్తున్నారు.

ప్రస్తుత మంత్రుల శాఖలను పునర్విభజించి, ఆయా శాఖలను తగిన వ్యక్తులకు కేటాయించడం అవసరమని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. (స్వ. వి)

శ్రీ కొమరగిరి విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 23 :మంత్రి వర్గ విస్తరణ సమయంలో కూడా 2:1 నిష్పత్తిని గౌరవించక పోవడం శోచనీయమని జన సంఘంనాయకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహన్ రావు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపముఖ్య మంత్రి పదవిని రద్దుచేసి పెద్ద మనుషుల ఒప్పందాన్ని ముఖ్యమంత్రి అగౌరవపరచడం, ఆంధ్రులకు అన్యాయం చేయడమే అవుతుందని ఆయన అన్నారు.

కాంగ్రెసు శాసనసభాపక్షం కార్యదర్శి హర్షం

కొత్తగూడెం, సెప్టెంబరు 23 : ముఖ్య మంత్రి తమ మంత్రి వర్గంలో వివిధ దుర్బల వర్గాలవారికి ప్రాతినిధ్యం కల్పించినందుకు శాసన మండలి సభ్యుడు, కాంగ్రెసు శాసనసభా పక్షం కార్యదర్శి అయిన శ్రీ కొప్పుల వెంకటేశ్వరరావు నేడు తమ సంతోషాన్ని ప్రకటించారు.

హరిజనులకు, దుర్బల వర్గాల వారికి న్యాయం జరగడం ఇదే మొదటిసారి అని ఆయన చెప్పారు.



కొత్తగా రాష్ట్రమంత్రివర్గంలో చేరబోతున్న శ్రీ ఎస్. వెంకటరామరెడ్డి

32 మంది రష్యా అనుకూలురకు యుగోస్లావియాలో శిక్ష

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 23 : టిటో ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్రోహకార్యాలు సాగించారన్న ఆరోపణలపై 32 మంది రష్యా అనుకూల కమ్యూనిస్టులకు నేడు ఏడాది నుంచి 14 సంవత్సరాల వరకు శిక్షలు విధించబడ్డాయని టాంజగ్ వార్తాసంస్థ తెలిపింది.

ఇందులో 29 మంది ప్రతిపక్ష కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు. తమ పార్టీ 'మహిళ' అజెండాన్ని నారు నిర్వహించిన అనంతరం వారిని అరెస్టు చేయడం జరిగింది. వారికి రెండు నుంచి 14 సంవత్సరాలవరకు "ఖచ్చితమయిన కైదుశిక్ష" విధించబడిందని, మిగిలిన ముగ్గురికి ఏడాది చొప్పున శిక్ష విధించబడిందని టాంజగ్ తెలిపింది.

ఈ సందర్భంగా యుగోస్లావియా రెండు సార్లు సోవియట్ యూనియన్‌కు దుర్భర శత్రువు నిజమన చెప్పి ఉన్నదని ప్రభుత్వవర్గాలవారు అన్నారు. వీరిలో ఇద్దరు సంబంధిత్రదని సోవియట్ అధికారులు ప్రకటించడం జరిగింది.

ఏటా 40వేల రవాణా వాహనాల ఉత్పత్తి : పాయ్ వివరణ

మద్రాసు, సెప్టెంబరు 23 : సరిసాటి వాణిజ్యానికి ఉపకరించే 40 వేల వాహనాల ఉత్పత్తికి ప్రభుత్వ రంగంలో ఒక సంస్థను నెలకొల్పే విషయం త్వరలో పరిశీలించబడుతున్నదని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ ఇక్కడ తెలియజేశారు.

ఇండియా పిస్టన్స్ సంస్థ రజతోత్సవ సభలో ప్రసంగిస్తూ, దేశపు రవాణా ఉపకరణాలు పెరుగుతున్నాయని శ్రీ పాయ్ అన్నారు ఎలాంటి యిబ్బందులున్నా ఆటోమోటివ్ పరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేయాలదని ఆయన పేర్కొన్నారు.

స్కూటర్ల ఉత్పత్తి పెంపునకు కూడా ప్రభుత్వం ప్రాముఖ్యమిస్తున్నదని, ఇప్పుడు ఏటా లక్ష స్కూటర్ల ఉత్పత్తి అవుతున్నాయని, 1980 నాటికి యీసంఖ్య నాలుగు లక్షలకు పెరగగలదని తాను భావిస్తున్నానని ఆయన వివరించారు.

"తెలుగు భాషా ప్రాచుర్యం క్షీణిస్తుందా? - ఒక పరిశీలన"

1

రచన: వి. ఎస్. శాస్త్రి.

స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచీ భారతదేశంలోహిందీతరువాత అత్యధికసంఖ్యాకులు మాట్లాడుతున్న భాష తెలుగు. స్వంత రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాక తెలుగు భాషా ప్రాచుర్యం భారత దేశంలో క్షీణిస్తోందా, క్షీణిస్తే అందుకు కారణాలేమిటి, నివారణోపాయాలుఉన్నాయా అన్న విషయాలను విమర్శనాత్మకంగా పరిశీలించటమే యీ చిన్న వ్యాసం ముఖ్యోద్దేశం!

ముందుగా పైనున్న ప్రశ్నకు సమాధానమివ్వడానికి ప్రయత్నిద్దాం! (1) (అ) భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పూర్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనూ, మైసూరులోని బళ్ళారి, కోలారు జిల్లాలలోనూ, ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్ జిల్లాలలోనూ నైజాంలోని తెలంగాణా జిల్లాలలోనూ తెలుగు మాతృ భాషగా కలిగిన ప్రజలు హెచ్చుగా ఉండేవారు.వారు తమ మాతృభాషలో విద్య నభ్యసించడానికి ప్రోత్సహిస్తూ రావడం, ఆ రాష్ట్ర భాషా తీవ్రవాదులు మైనారిటీ భాషల ప్రజల హక్కుల్ని, రక్షణలను కాదని, ఆ రాష్ట్ర భాషలోనే విద్యాభ్యాసం చేయాలని [illegible]ంచిడంతో క్రమక్రమంగా మైనా[illegible] భాషల ప్రజలు తమ మాతృభాషలో విద్యాభ్యాసం చేసే అవకాశాలు తగ్గిపోతున్నాయి.

ఇంతేకాక విద్య, ఉపాధికల్పనల విషయంలో ఆ రాష్ట్ర భాషా తీవ్రవాదులు దాడుల నుండి ప్రభుత్వం చూపించే విపక్షణా దృష్టి నుండి తప్పించుకోవడానికి 'మాతృభాష' అని దరకాస్తు ఫారములలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాల కభ్యంతరం ఉండేదికాదు! కాని భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవతరించాక ఏ రాష్ట్రప్రభుత్వం ఆ రాష్ట్ర అధికార భాషనుమాత్రమే వింటి చూస్తే భారతదేశంలో తెలుగు భాషా ప్రాచుర్యం క్రమ క్రమంగా తగ్గిపోతోందని, ఇలా యింకా కొంత కాలం జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్ప తెలుగు భాష ఉండక పోవచ్చునని తోస్తోంది! భారతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ఒక భాషను పరిగణన లేనప్పుడు, ఆ భాషా జనుల్ని మరో భాషా జనులుగా రూపాంతరం చెందించడం తేలికవుతుంది రాజకీయ నాయకులకు! కనుక తెలుగు భాషాభిమానులంతా యీ ప్రమాదాన్ని నివారించటానికి భారతదేశంలోనూ, విదేశాలలోనూ ఉన్న తెలుగువారు తమ మాతృ భాషను అభ్యసించటానికి, తోడ్పడడానికి సదుంకట్టుకుని ముందుకు రావాలి.

కనుక మనం ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకుంటున్నామని గర్వించవలసినంతగా తెలుగు భాషాభివృద్ధి జరగటం లేదు! ఇది తెలుగు భాషాభిమానుల కందరకూ చాలా బాధ కలిగించే విషయం!

(సశేషం)

ఇది నారీదృక్పథం
కె రమాలక్ష్మి

ఎందుకీ సెటిల్‌మెంటు? దీనిపేరు మార్చండి!

1911లో బైల్‌పుచ్చుకోలునిసేరస్త జాతులుగా డిక్లేర్ చేయబడి, సెటిల్‌మెంట్లులోకి తరలింపబడ్డ అనేక జాతులలోగుంటూరుజిల్లాలోని సీతానగరంలో దొంగ ఎరుకలవాండ్రు, నవాబుపేట కొరవవాండ్రు వున్నారు. అలాగే బాపట్లలో న్యూ వర్స్పూరం అనే జేతవూడి సెటిల్ మెంటులో వుంచబడ్డ వాళ్ళు దొంగ ఎరుకల వాండ్రు, యానాది వాండ్రు, అప్పటినుంచి యిప్పటిదాకా యీ సెటిల్‌మెంటు అలాగే వుంది! మంచిలోనూ చెడులోనూ కూడా ముందడుగూ వేయలేదు, వెనకడుగూ వేయలేదు. నేరస్తు జాతులుగా వ్యవహరింపబడుతూ పస్తున్న వాళ్ళనే నేరస్త జాతుల చట్టం రద్దయాక మాజీ నేరస్త జాతులంటూండేవాళ్ళు. పస్తుతం వీరినే విముక్త జాతులని కూడా పిలుస్తున్నారు. వీరు ఆర్థికంగా వెనుకబడిన జాతులు స్థిర జీవితాధారం లేని జాతులు. దుర్భర దారిద్ర్యమే వీరిని దొంగతనాలకేసి మళ్ళించింది. అందుకే ప్రభుత్వం వారిని నేరస్త జాతుల చట్టం క్రింద పెట్టింది. ఆంధ్రప్రాంతంలోని నాల్గు సెటిల్‌మెంట్లులోనూ బిట్రగుంటలోవుండే దానికి స్వేచ్ఛ యివ్వబడింది. సిద్దాపురం సీతానగరం సెటిల్ మెంట్లు పోలీసు శాఖ ఆధిపత్యంకింద వున్నాయి. ఇక యీ న్యూ వర్స్పూరం సెటిల్‌మెంటు మటుకు సాల్వేషన్ ఆర్మీ (కిరస్తానీ మత సంస్థ) వారి యాజమాన్యంలో వుంటూ పోలీసు శాఖ పర్యవేక్షణలో వుంది. ఈ న్యూ వర్స్పూరం అసలు పేరు జేతవూడి.

అసలీ జేతవూడి గురించిన వివరాలేం ఆంధ్రసర్వస్వంలో లేవు. దీన్ని న్యూ వర్స్పూరంగా ఎవరు మార్చిందీ తెలియదునాకు. కాని రాగాల జాన్‌మటుకు "ఈ సెటిల్ మెంటులోని వారికి పని కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఐ. ఎల్. టి. డి. కంపెనీ పెట్టారని, 1927 దీన్ని ఉటంకిస్తూ యీ న్యూ వర్స్పూరవాసులకి పనులివ్వాకనే పైవారి కివ్వాలన్న జిఒ ఒకటి ఉందంటారని అనిపిస్తుదేమైంది? ఇక్కడివాళ్ళ కసలు పనిపాటలెందుకే కంపెనీ ఇవ్వడంలేదు? టోకెన్లు మూడు నాల్గు వేలికి అమ్ముకుని అదే ఆస్తిగా భావిస్తున్నారే—దీని మాటేమిటి?" అని అడిగాడు. కాని ఐ. ఎల్. టి. డి చరిత్ర వివరాలు మరి వారి పౌర సంబంధ శాఖ వారికేమైనా తెలుసేమో!

మొత్తానికే పురవాసులకి తిండికి దిక్కులేదు. పనికి దిక్కులేదు. పిల్లలకి చదువు సంధ్యలు దిక్కులేదు. ఒక పిల్లాడిని హాస్టల్లో ఉచితంగావుంచి చదివించే అవకాశం వుండి, మునసబు సంతకం పెట్టమంటే ఐదురూపాయలు లంచం—అదే, మామూలు యిస్తే గాని పెట్టనన్నాట్ట. 'మరి అప్పుడేం కేంచేయాలండి? ఆ మునసబుగారి జేబుకొట్టి అయిదు రూపాయలిచ్చేవాళ్ళ గదండి! దొంగతనం చేయదలిస్తే! అన్నాడు. వీళ్ళు పైపూళ్ళకి వెళ్లరు. గుంటూరు, తెనాలి, బీరాలలో వాళ్ళపిల్లల కోసం ఏ ఉచిత వసతులు లభించినా నిరుపయోగం. యీ వూరి పొరిమేరలు దాటితే యీ మాత్రం రక్షణ కూడా ఉండదేమో, కాకుల్లా పొడిచి చంపుతారేమో నన్న భయం వాళ్ళని పీడిస్తూంది. వీరిభయంలో అర్థం లేకపోలేదు. (ఏవూళ్ళో దొంగతనం జరిగినా ముందు వీళ్ళ మీద పడడం అబద్ధం కాదు కదా) ఇక్కడివాళ్ళు రోగిష్టులు కారు. చాలా మంది వయస్సులో వున్నవాళ్ళు. వీళ్ళకి భూమిచ్చి ప్రయోజనం లేదు— యిచ్చారన్న పేరుతప్ప. మీకేంకావాలి అంటే అక్కడి ఆడవాళ్ళు అడిగింది ఒకటే— ఏదో ఒకపని సాయంత్రం అయేసరికి రెండు మూడు రూపాయలేనా చేతపడితే కలోగంజో కాచుకు తాగుతాం!అంటున్నారు. 'పాలంపని చాలదు. ఏవైనా చిన్న పరిశ్రమలు పెట్టి ముందు తిండికి గడిచేలా చూడండి' అన్నారు. ఒక్క టేచర్నిపెట్టి క్రిస్మాసానులు చేయడానికి తర్ఫీదు సెంటరు పెట్టవచ్చు. అగ్గిపెట్టెల తయారీ, బీడీలు చుట్టడం, గేదెలు పెంచడం, కోళ్ళు, సీను పందులు యివ్వడం, పైలరింగు నేర్పించడం దైనందిన అవసరాలకి డబ్బు చేతికివచ్చే చిన్న పరిశ్రమలు యీప్రాంతంలో ఉంచే ఏర్పాటు చేయడం ప్రభుత్వానికేం కష్టంకాదు. లాభాలు కెదురు చూడక యీ విషయంలో జిల్లా కలెక్టరుగారు ఎంతత్వరగా ముందుకి సాగితే అంతమంచిది. (మనలోమన మాట. ప్రస్తుత కలెక్టరు శ్రీ కె. చంద్రయ్యగారి ప్రజలపట్ల కొన్ని పథకాలు వేసి వున్నారు కాని అవి భవిష్యత్తులో ఫలంతమయేవేనా ప్రస్తుతం అడుకునేవి కాదేమో ననినాభయం. ప్రస్తుతం కడుపు మండే మనిషికి సంవత్సరంలో నీయింట పంచభక్ష్య పరమాన్నాలతో విందు చేస్తాం అనడం అర్థంలేనిది.)

వీళ్ళలో సంగీతరావు అన్నట్టు శేళ్లకి శేర్లు బంగారం అందుకున్నా చేతులు కష్టపడి పని చేయడానికి సిద్ధపడుతూంటే పనిచ్చే దిక్కులేదు. "దొంగతనాలు చేసిన న్నాళ్ళూ అందరూ అప్పిచ్చేవారమ్మా, యిప్పుడు పది పరకా అప్పు అడిగితే—ఎలా తీరుస్తావు? దొంగతనాలు మానేశారుగా, యివ్వం పొమ్మంటున్నారు. అంతే కాదు. దొంగతనాలు చెస్తుంటే మామీద ఉన్న గౌరవం, మానేస్తే యిప్పుడు లేదు!" అంటున్నాడు' అది మానవస్వభావం. 'మాదగ్గిర డబ్బు లేకపోతే పెట్టుబడి పెట్టి, కాల్గిచ్చి, దొంగసొమ్మూ చవకగా కొట్టేసినవాళ్ళు మీ అందరికీ పెద్ద మనుషులే. దొంగతనాలు మానేసి, అందరి లాగా కనీసం పిల్లపాపలకోసమేనా బ్రతుకుదామని నిర్ణయించుకుంటే— మేం చేతకాని వెధవల్లాగోస్తున్నాం. 'పనీ పాటూల్లో దిగినని తెలిస్తే కనీసం, కనీసం ఆరు కాళ్లేనా అడుగుతాయమ్మగారూ. 'కారు కావాలా?' అంటూ... నవ్వేస్తూ నాతో కూడా బెజవాడ వచ్చిన సంగీతరావు దిగి పోయాడు!

నిజమే— నేరస్థ దేశంగా మనదేశాన్నంతా "క్రిమినల్ ట్రయిబ్ అక్ట్" కింద పెట్టవలసిన పరిస్థితులు వున్నాయి. ప్రస్తుతం యింక ప్రత్యేక సెటిల్‌మెంటు ఎందుకు? దండగ. దీన్ని తోసిరాజని స్వేచ్ఛయివ్వడం మంచిది. అప్పుడు వీరిమీది యీ ముద్ర తొలగి పోతుంది. అప్పుడు మామూలు దొంగతనాలకి పోలీసులు చేస్తున్న కృషే వీరికీ చేయవచ్చు. వీరిని ప్రత్యేకంగా బాధించడం నేరమే!! అమ్మ పెట్టదు. అడుక్కుతిన నియ్యదన్నట్టే సాల్వేషన్ ఆర్మీవారి అధిపత్యం దేనికి? కలెక్టరు గారికి అవగాహించాలి మారు.

—:o:—

నేపాల్‌లో రాయబారికి ఢిల్లీ రావలసిందిగా పిలుపు

ఖాట్మండూ, సెప్టెంబరు 23: నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ రసగోత్రా అత్యవసరంగా సంప్రదింపులు జరిపే నిమిత్తం న్యూఢిల్లీ రావలసినదిగా కబురు రావడంతో, నేటి ఉదయం విమానంలో బయలుదేరి వెడుతున్నారని తెలుస్తోంది.

దిగుమతి లైసెన్సుల కుంభకోణం పందర్భంలో లోక్ రాజకీయ కుట్రకు బలి అయినట్టు పార్లమెంటు సభ్యుడు తుల్ మోహన్‌రామ్ ఢిల్లీలో పత్రికలవారికి తెలిపిన దృశ్యం.

దొంగరవాణా వ్యాపారి బాఖియా పరిస్థితి విషమం

బొంబాయి, సెప్టెంబరు 23 :జడ్జిగా బొంబాయిలోని బొంబాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ దొంగరవాణా వ్యాపారి సుకూర్‌నారాన్ బాఖియా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నదని అధికారులు చెప్పారు.

బాఖియాకు గుండెనొప్పి రావడంతో మొదట ప్రభుత్వఆసుపత్రిలో చేర్చారు. మొన్నరాత్రి తిరిగి తీవ్రంగా గుండెపోటు రావడంతో బాఖియాను బొంబాయి ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ ఆసుపత్రి నుంచిబాఖియాను తరలించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి ప్రత్యేకంగా అనుమతి పొందినట్లు తెలియవచ్చింది.

బాఖియా పరిస్థితి ప్రమాదకరం గానేఉన్నదని వైద్యులు చెప్పారు.

అక్రమ రవాణాతో సంబంధం ఉన్న నలుగురు వ్యక్తులను గుజరాత్ పోలీసులు నిన్న గుజరాత్‌లోని బుల్సార్ జిల్లాలో అరెస్టు చేశారు. అరెస్టయిన వారి పేర్లివి : లాలా భాయ్ మోధాభాయ్ లటండేల్, రాంభాయ్, కాంజీభాయ్, అమిరాలీ నూరహమద్‌ఖాజా దయ్యాభాయ్‌పటేల్.

కయిరా జిల్లాలోని నాడియాడ్‌లో విన భాయ్‌పటేల్ అనే దొంగ రవాణా వ్యాపారిని కూడాగుజరాత్ పోలీసులు నిన్న అరెస్టుచేశారు.

గుంటూరువద్ద యూనివర్శిటీ భవనాలకు రూ 1 కోటి సేకరణకు నిర్ణయం

విజయవాడ, సెప్టెంబరు 23 : గుంటూరు సమీపంలో నెలకొల్పే విశ్వవిద్యాలయానికి నిధుల సేకరణలో సహకరించవలసిందిగా పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు,ప్రకాశం జిల్లాల్లో కలెక్టర్లకు విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు నిన్న విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ల సమావేశంలో విద్యామంత్రి మాట్లాడుతూ, గుంటూరులోని పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్‌ను విశ్వవిద్యాలయస్థాయికి పెంచడం జరుగుతుందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బుల్లయ్య మాట్లాడుతూ ఇది పెద్ద పథకం మాత్రమేకాక సత్వరంగా నిర్వహించవలసిన దన్నారు.

ఈ విశ్వవిద్యాలయానికి భవనాల నిర్మాణానికై కోటి రూపాయల నిధి సేకరించాలని నిర్ణయించారు. దీనిలో గుంటూరుజిల్లాకు 50 లక్షలు, కృష్ణాజిల్లాకు 25 లక్షలు, పశ్చిమ గోదావరికి 20 లక్షలు, ప్రకాశం జిల్లాకు అయిదు లక్షలు రూపాయల నిధి మనూలకు కోటానిర్ణయించారు. ఈ నిధుల సేకరణకై సాంస్కృతిక కార్యక్రమాలు, రాఫిల్స్ నిర్వహించాలని నిర్ణయించారు.

గుంటూరు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ భవననిర్మాణ కార్యక్రమం పర్యవేక్షణకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. నారాయణ, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య, కృష్ణాజిల్లా డి. ఆర్. ఒ. శ్రీ ఎ. ఎస్. తివారి, కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు, ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులు యీ సమావేశానికి హాజరయ్యారు.

"పెరికీలు"

ఆర్యా, మేము పూర్వము నుండి ప. గో. జిల్లా పోలవరం ఏజెన్సీలో "పెరికీలు"అనే కులం పేరుతో ఎదారిజినల్ ట్రైబ్బుకు చెందివున్నాము. కాని 1966 సం. హైస్కూలు హెడ్‌మాష్టరుగారు పెరికీలు ఎదారిజినల్ ట్రైబ్బుకాదు—వె.బ. తర గతివారు అని అభ్యంతరపర్చగా, అప్పటి సాంఘిక సంక్షేమ మంత్రి—డైరెక్టర్సు సాంఘిక సంక్షేమము—డి.సి.ఐ.ట్రైబ్బులు వెల్‌ఫేర్‌వార్కి, మా కులం ఏ శాఖకు చెందుతుందో తెలియపర్చవలసినదిగా, ప్రార్థించగా, వారు మా కులం సె. కు—సె.జాల లిస్టులో లేదని మాత్రంతెలియపర్చి. 1970లో ఆ.ప్ర. ప్రభుత్వం వారు ప్రకటించిన గెజెట్‌లో మా కులం పేరు అసలు ఏ లిస్టులోను లేనందున, డైరెక్టరు—జనరల్ వె. బ. త వెల్‌ఫేర్ న్యూఢిల్లీ వార్కి మా కులంను లిస్టులో చేర్చించుతూ, ఏ శాఖకు చెందుతుందో తెలియపర్చ ప్రార్థించగా, వారు మా కులం సె.కు. సె. జాలని జాబితాలో లేదనిన్పి, రదితర లిస్టులు, తమ ఆఫీసులో మెయిన్‌టెన్ చేయుట లేదని మాత్రం వ్రాసినారు. గాని ఏ శాఖకు చెందుతుందో మాత్రం వ్రాయలేదు. ఆ.ప్ర ఓ సెక్రటరీ—హైద్రాబాద్‌వారు కూడా మా కులం సె.కు. జాల లిస్టులో లేదని మాత్రమే తెలియపర్చినారు. ఏ శాఖకు చెందుతుందో మాత్రం వ్రాయలేదు.

నేను 1966 సం. నుండీ, మా కులం ఏ శాఖకు చెందుతుందో తెలియపర్చవలసిందిగా హైకోర్టారందరిని ఎన్ని పర్యాయములు ప్రార్థించినప్పటికి, ఏ ఒక్కరు కూడా ఇంతవరకు పరిష్కరించనందుకు చాలా విచారముగా ఉన్నది. కేంద్ర— రాష్ట్ర ప్రభుత్వములు వారే యీ సమస్యను పరిష్కరించక పోయిన, మరెవ్వరు యీ సమస్యను పరిష్కరించగలరో తెలియుటలేదు. యింత వరకు యీ సమస్యను పరిష్కరించకపోవుట, మా కులం వారికి చాలా నష్టము కలుగచున్నది. యిప్పుడైనా మా కులం "పెరికీలు" పేరును 1970 ఆ. ప్ర. ప్రభుత్వ గెజిటెట్‌లో చేర్చించి ఏ శాఖకు చెందుతుందో తెలియ పర్చగలరని ఆశిస్తూ ఉన్నాము.

సి. రామచంద్రరావు, క్యాషియర్ సా. సెం. రైల్వే, రైల్వేక్వార్టర్సు నెం.154/2 సత్యనారాయణపురం రైల్వేకాలని విజయవాడ—11.

దిగుమతి లైసెన్సుల కుంభకోణం

ఆర్యా, దిగుమతి లైసెన్సులను జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి పత్రమునపై సంతకాలు గల 21 మంది పార్లమెంటు సభ్యులలో 20 మంది పార్లమెంటు సభ్యులు దానిపై తాము సంతకాలు చేయ లేదని ప్రకటించినారు. ఒక్కరు మాత్రము తాము సంతకము చేసినట్లు ఒప్పుకున్నారు అనిపించిని నిర్మూలించడమే తమధ్యేయంగా పెట్టుకున్న ప్రభుత్వం అనిపిలినిగురించి పార్లమెంటు సంఘముచే దర్యాప్తు జరిపించుటకు నెనుదియ్యటం వలన అనిపిలిని ఏ విధముగా నిర్మూలించగలదో తెలియకుండా ఉన్నది. కొందరు కాంగ్రెసు, ప్రతిపక్ష నాయకులు కోరిన విధముగా పార్లమెంటు సంఘముచే దర్యాప్తు జరిపించినచో లక్షపార్టీ సభ్యులకు నూరుని మచ్చ ఏర్పడగలదని ప్రభుత్వము గ్రహించాలి.

కె. సుబ్రమణ్యం, సీనియర్‌కామర్స్ ప్ర. జా. కా., కోవెలకుంట్ల, కర్నూలు జిల్లా.

తిరుపతి దేవస్థానంలో టెలివిజన్

ఆర్యా, తిరుమల దేవస్థానం వారు దేవ దర్శనమునకు పోవు యాత్రికులకు అన్నహంగులు గల, విశాలమైన విశ్రాంతిపోలు ఒకదానినినిర్మించుటకు నిశ్చయించినందుకు చాలా సంతోషము. ఇదే సమయములోనే స్థానమువారు టెలివిజన్ సెట్టు ఒకదానిని ఆ పోలులో యుంచి, గర్భగుడిలో జరుగు రోజువారీ పూజలు అన్నీ, ఆ టెలివిజన్ ద్వారా, యాత్రికులకు పోలులోకి ప్రసారం చేసిన అది యాత్రికులకుఎంతోసంతోషమును మనస్సుకి ఆహ్లాదము కలుగచేస్తుంది. అదీగాక డబ్బుకట్టి పూజలు చేయించలేక, ఆ పూజలు ఎలాగ యుంటాయో తెలియని బీద యాత్రికులకు ఈ ప్రసారం గొప్ప వరప్రసాదం వంటిది. ఈ టెలివిజన్ ప్రోగ్రాము అన్ని పూజలు ఏర్పాటు చేస్తారని నమ్ముచున్నాను.

కె. శేషాద్రిరావు, ఎసిస్టెంట్ స్టేషన్ మాస్టర్, గుంటూరు.

ఎస్ ఎస్.సి. పరీక్ష : ఒక సందేహం

ఆర్యా, నేను 1974 ఏప్రిల్‌లో ఎస్. ఎస్. సి. పరీక్షరాసి మూడు భాషలలోను తప్పాను.

ఇప్పుడు అక్టోబరు పరీక్షకి వెడుతున్నాను. తీసివేసిన పాఠాలనుండి ప్రశ్నలు ఇప్పుడు ఉంటాయా ?

ఈ విషయములు నాసందేహాన్ని ఇంకొక విధంగాతీర్చుకొనలేక 'లేఖ' వ్రాస్తున్నాను.

ప్రభుత్వంవారు తగిన ప్రకటన చెయ్యాలని కోరుతున్నాను.

యు. నారాయణరావు, వీరరాఘవులు, కుమారుడు, యర్నాగూడెం, వయానిడవోలు, ప. గో. జి.

విద్యార్థుల సమస్య

ఆర్యా, నర్సాపురం, భీమవరం, నిడదవోలు ఆర్. టి. సి. డిపోకి సంబంధించిన కొందరు కండక్టరులుకొందరు విద్యార్థుల వద్ద అదనపు చార్జీలు పుచ్చుకుంటున్నారు అనేలు విద్యార్థులకి పాస్‌లు ఉండాలి.

పి. సంటిబాబు, కొటాలపర్రు.

మాధురిసమస్య

విద్యార్థులులేని విద్యాలయం

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మా గ్రామంలో

కావలెను

V. B. K. V. R. R. జూనియర్ కాలేజి
దెందులూరు, ప. గో. జిల్లా

M.A. (ఇంగ్లీషు), M. com. జూనియర్ లెక్చరర్స్‌కావలెను. కనీసం సెకండ్‌క్లాస్‌50% మార్కులుండవలెను. D.E.O., W.G Dt. కరస్పాండెంట్‌గార్లకు కాపీలు పంపుతూ ఒరిజినల్స్‌సర్టిఫికెట్స్‌తోసహా 3—10—74 ఉదయం 11 గంటలకు స్వంత ఖర్చులపై, కాలేజీకాంపస్‌లో ఇంటర్వ్యూకుహాజరుకాగలరు. విద్వాన్. వి. సత్యనారాయణ, కరస్పాండెంట్.

మిషనరీ

"హూడీ" దినుసుతి రకము ప్రింటింగ్స్, కటింగ్స్, టైర్‌స్టిచింగ్స్, ఫర్పరేటింగ్స్, హార్డు ప్రెస్, ప్రూఫ్ ప్రెస్, యంత్రములను కొనండి. పందరాది మిషనులు సిద్ధముగా లభింపగలవు. దక్షిణ యిండియా అంతట వేలాది మిషనులు పని చేస్తున్నవి. అయిదు యేండ్లు పూచి, పిక్కిలి తక్కువ ధరలు, మా షో రూమునకు వచ్చేయండి. సంతృప్తి చెందండి. హైర్‌పర్చేస్ విధానం కూడా గలదు. 28/E/10, పోస్టుఆఫీసు పిఛి, మద్రాసు-1

మహాగారడీ జాల రహస్యం

ఆశ్చర్యం అద్భుతం! ఇందులో మాయలు చేయుట మొదలగు జాల విద్యలు, చీట్ల షేక్ ట్రిక్కులు ఇంక సుమారు 500 రహస్యాలు గలవు. పోస్ట్ ఖర్చుతో రు. 5—00.

కుట్టువని వ్యాధిని: రకరకాల దుస్తులు, స్వయంగా కత్తిరించి, కుట్టు నేర్చుకొనవచ్చు. చిత్రపటములతో పోస్ట్ ఖర్చుతో రూ. 6.50

వర్తక రహస్యములు: స్నో, సిరాదిమునులు, అగరవత్తులు, పళ్లపొడి, హేరాయిలు అత్తరు తయారుచేయు రహస్యాలు ఉన్నాయి. పోస్ట్ ఖర్చుతో రూ. 6.50. MEENA & Co. P. B. No. 297, Madras-1.

M.V. "స్టేట్ ఆఫ్ హర్యానా"
ప్రయాణికుల నౌక
విశాఖపట్నం, పోరు బయల్

పై ప్రయాణికుల నౌక యిప్పుడు తేది 3 అక్టోబర్ 1974 నాడు విశాఖపట్నంనకు చేరుకొని అటుపైన తేది 6 అక్టోబర్ 1974 నాడు పోర్టు బ్లయర్‌నకు ప్రయాణమై పోగలదని తలచబడుచున్నది. కాబట్టి యీ నౌకలో ప్రయాణము చేయుగలవారందరును సదరు నౌక విషయమై సమగ్ర వివరములకు మరియు రహ ప్రయాణపు టిక్కెట్లు బుక్కింగు చేసికొనుటకు యీ క్రింది అడ్రసునందు గల ఏజెంట్లతో సంప్రదింపగోరడమైనది.

వరుకుల బుకింగునకు అవసరమైన స్థలములయొక్క వివరాలకు గూడా మాతో వెంటనే సంప్రదింప గోరడమైనది.

ఏ. వి. భావోజీరావు,
గరుడ పట్టాభిరామయ్య & కంపెనీ
ఏజంట్లు
(మెసర్స్ ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)
పోస్టు బాక్సు నెం. 17
విశాఖపట్నం — 530001.
టెలిఫోన్: 5584, 2661, 5597 (SHIPINDIA)
టెలెక్స్: 049—210.

ప్రకటన

ఈ దిగువ నుదహరించిన వారిని ఆంధ్ర పత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్వంత భాధ్యతపై విక్రయించుకొనుటకు మా న్యూస్ వెండరుగా నియమించడమైనది.

పేరు. ఊరు జిల్లా

శ్రీ గుండపు తాతయ్య కర్లపాలెం గుంటూరు

మేనేజరు, ఆంధ్ర పత్రిక.

ముదినేపల్లిగ్రామపంచాయతి
టెండరు నోటీసు
Roc No. I47/74 dt. 19-9-74

కృష్ణాజిల్లా ముదినేపల్లి గ్రామ పంచాయితీకి ఈ క్రింద నుదహరించిన ఆర్. సి. సి. సైపులు సప్లయి చేయు నిమిత్తము 5—10—74 తేది సాయంత్రము 3—00 గంటల వరకు ముదినేపల్లి గ్రామ పంచాయితీ ఆఫీసులో సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తీసుకొనబడి అదేరోజుసాయంత్రము3—30గంటలకు దాఖాలైన టెండర్లు అ వ్వటికి హాజరులోనున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును. భరావతులువెల్లించి టెండర్లు పరిశీలించబడవు. టెండరులకు సంబంధించిన షరతులు యితర వివరములు పంచాయితీ ఆఫీసులో, ఆఫీసు పనివేయు కాలమందు తెలుసుకొనవచ్చును. గవర్నమెంటు వారిచే అప్రూవలు పొందిన కంపెనీల నుండి రాబడిన టెండర్లు మాత్రమే ఆమోదించబడును.

ఆర్. సి. సి. పైపులు,
1'—0" డయామీటరు గలవి—192' అడుగులు.
1'—6" డయామీటరు గలవి—54' అడుగులు.
వెల చెంచవలసిన ధరావతు: రు. 100

ఎస్. సుబ్రహ్మణ్యం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతి,
ముదినేపల్లి, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, (పాలెక్టు విభాగము)
శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ వర్కిల్
టెండరు నోటీసు నెం. 10 SE/74-75

1. ఈ దిగువ నుదహరించిన పనులుకొరకు, సీలుచేసిన టెండర్లు "కె 2" ఫారములో శ్రీశైలం ప్రాజెక్టు, సివిల్‌వర్కిల్, సూపరింటెండింగ్ యింజనీరు, వారిచే శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 6—11—1974 సాయంత్రం గం 4—00 వరకు తీసుకొనబడును. అదే రోజున, సదరు టెండరులు, సాయంత్రం గం. 4—10 వి. లకు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే వారి కార్యాలయమునందు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	బయానా ధరావత్తు	టెండరు ఫారముల ఖరీదు.	కంట్రాక్టు కాలపరిమితి
		రు.	రు.	
1.	శ్రీశైలం ప్రాజెక్టు డాము మేసనరి 14వ బ్లాకునందు EL+610.00 వరకు కట్టుట.	26,400	52.00	4 నెలలు
2.	శ్రీశైలం ప్రాజెక్టు డాము మేసనరి 15 వ బ్లాకునందు EL+610.00 వరకు కట్టుట.	23,800	52.00	4 నెలలు

2. టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిదప, ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు, సూపరింటెండింగ్ యింజనీరు శ్రీశైలం ప్రాజెక్టు, సివిల్‌వర్కిల్ వారిపేర, శ్రీశైలం డాం, కూర్పు పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు శ్రీశైలం ప్రాజెక్టులో, "స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద "పే అండ్ ఎక్కౌంట్స్ ఆఫీసర్" శ్రీశైలం ప్రాజెక్టు వారి ఖాతాకు, డ్రాఫ్టు చెల్లించి సదరు డ్రాఫ్టును, దరఖాస్తులో పంపవలయును.

4. టెండరు ఫారములకు దరఖాస్తులు తేది 21—10—1974 వ తేదీలోగా పంపుకొనవలయును.

5. టెండరు ఫారములు ఆఫీసు పనివేయు కాలములో ది 22—10—1974 నుండి 2—11—1974 వరకు దొరకును. కోరినమీదట పోస్టులో పంపించబడును. పోస్టులో పంపగోరువారు (పతి పనికిగాను మూడు రూపాయల తపాలా బిళ్లలు పోస్టుఖర్చుల నిమిత్తము పంపవలయును.

6. పై నుదహరించిన పనికొరకు, 1 వ తరగతి కంట్రాక్టరులుగా రిజిస్ట్రరయిన వారు, రిజిస్ట్రేషన్ అర్హతను, జతపరచి, దరఖాస్తులు పెట్టుకొనవలయును.

షరా:— శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ యింజనీరు వారి ఎడ్డ రు. 50,000 నిలకడ ధరావత్తు కలిగియుండిన, సదరు బాండు పూర్తిచేసిన కంట్రాక్టర్లు పై ధరావత్తు క్రింద రూ. (ఈ క్రింది విధముగా) చెల్లించుటకు అనుమతి యివ్వడమైనది.

1 వ పనికి — రు. 17,600.
2 వ పనికి — రు. 15,900

శ్రీశైలం డాం తూర్పు పోస్టు,
తే. 10—9—1974.

(సం.) యస్. వి. లక్ష్మీపతిరావు,
సూపరింటెండింగ్ యింజనీరు,
సివిల్ వర్కిల్,
శ్రీశైలం ప్రాజెక్టు

కొత్త మంత్రుల నియామకం: వివిధ వర్గాల వ్యాఖ్యలు

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23: కొత్త మంత్రుల నియామకంపై వివిధ వర్గాల వారు నిఖిన్న అభిప్రాయాలు వ్యక్తంచేశారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు అనుచరులు శ్రీ నరసింహారావు భవిష్యత్తు కూడా తేలాలంటున్నారు. శ్రీ నరసింహారావు రాష్ట్రపతిభువ్వానికీ, రాష్ట్ర కాంగ్రెసుకూ ఇచ్చే మద్దతుపై వారి భవిష్యత్తు ఆధారపడివున్నదని అధికారవర్గ నాయకులు అంటున్నారు. లఘిష్టనవర్గానికి వారి మేధాశక్తి సంపదలు తెలుసునని, వారి తెలివితేటలు దేశానికి ఉపయోగపడేటట్లు వారు (పవర్తించవలసివుంటుందని అంటున్నారు. మాజీముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డివలెనే శ్రీ నరసింహారావు కూడా చతురంగం ఆడితే వారి సేవ కూడా దేశానికి ఇతోధికంగా లభించే అవకాశం త్వరలోనే రానున్నదనీ, ఇదివరకు హర్యానా గవర్నరుగా వారికివచ్చిన అవకాశాన్ని చేతులారా జారవిడుచుకొన్నారనీ కొందరు అంటున్నారు.

ఇప్పుడు ఉన్న మంత్రివర్గంలో చాలా మంది శ్రీ నరసింహారావు మంత్రివర్గంలో వారేనని, బ్రహ్మానందరెడ్డి కూడా (పోత్సహించినవారేనని ముఖ్యమంత్రి సన్నిహితులు అంటున్నారు. ముఖ్యమంత్రి (పతిక్షణం ఉక్కు కర్మాగారం, నాగార్జునసాగర్, అధిక ధరలు, ఆరుసూత్రాల పథకం మున్నగు విషయంపై (పభుత్వ విధానాలు విపరీతంగానే సన్నాహంలో ఉన్నారు. ఇంతవరకు వారు ఈ కొత్త మంత్రుల జాబితా కోసమే ఎదురు చూశారు. అయితే ఇందులో కొందరు శ్రీ జయప్రకాశ్‌తో సంబంధం పెట్టుకున్నారని ముఖ్యమంత్రి, (పధానమంత్రి గమనించి వారి కార్యకలాపాలను ఒక కంట కనిపెట్టే ఉన్నారని అంటున్నారు.

ముఖ్యమంత్రి కొత్త మంత్రులతో సగం మందిని బలహీనవర్గాలనుంచే తీసుకున్నారు. ఈ పదిమందిలో ఒద్దరు హరిజనులు, ఇద్దరు వెనుకబడిన జాతులు, ఒక ముస్లిం ఉన్నారు. అయిదుగురు రెడ్డు ఉన్నారు. కేవలము కుల దృష్టిని కాక, కొంత బలం గలవారినీ పరిపాలనానుభవం గల వారిని ముఖ్యమంత్రి తీసుకున్నారు. అందులో శ్రీ నర్సారెడ్డి, శ్రీ రంగారెడ్డి, (పదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఉండి రాష్ట్ర మంతా ఆకళింపు చేసుకున్నవారు. ఒకరు మంత్రిగా ఉంటే, మరొకరు మంత్రి, ఉభయ శాసనసభల అధ్యక్షులుగా పేరు గడించినవారు. ఒకరికి తెలంగాణాలో, మరొకరికి రాయలసీమలో మంచి బలం ఉంది. నెల్లూరు జిల్లాలో శ్రీ ఆనెం వెంకటరెడ్డి కీర్తిశేషులు శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి సోదరులు. ఏడు రోజులే మంత్రి పదవి నిర్వహించారు. వారికి జిల్లాలో బలం ఉన్నది. అయితే ఆ జిల్లా నుంచి బ్రహ్మానందరెడ్డి వర్గానికి చెందిన శ్రీ దశరథరామిరెడ్డికి కోస్తా జిల్లాల అభివృద్ధి వ పదవి అధ్యక్ష పదవి యిచ్చి ఉన్నారు. శ్రీ వి. పురుషోత్తమరెడ్డి నల్గొండ జిల్లాకు చెందిన మాజీమంత్రి. శ్రీ బ్రహ్మానందరెడ్డి 1969లో మంత్రిగా తీసుకున్నవారు. శ్రీ వెంకట్రామారెడ్డి యువజన ఉద్యమంలో, విద్యార్థి ఉద్యమములో, తెలంగాణా పోరాటాలలో (పముఖపాత్ర వహించినవారు. డాక్టర్ చెన్నారెడ్డికి కుడి భుజం అని పేరు పొందారు. ఉద్యమములోను, ఇతరత్రాను ఆయన చేసిన సాహసాల గూర్చి (పత్యర్థులే చేసిన ఆరోపణలు చివరకు నిలువలేదు. శ్రీ నరసింహారావు మంత్రి వర్గంలోనే ఆయనకు మంత్రి పదవి రావలసి ఉండెను గాని ఇప్పుడు లభించింది.

శ్రీ కేశవులు కూడా (పదేశ్ కాంగ్రెసు కార్యదర్శి, శాసనసభ కాంగ్రెసు పక్ష కార్యదర్శి చేసినవారు. పరిశ్రమలు స్థాపించి కార్యదక్షతనుచూపించుకున్నవారు.

శ్రీ అసిఫ్‌పాషా ఎం.ఎ.ఎల్.ఎల్.బి. అలీగఢ్ విశ్వవిద్యాలయంలో చదివిన న్యాయవాది. విద్యావంతులైన ముస్లిం. మొదటనుంచి ఈయన పేరు ఆలోచింపబడినా ఆ జిల్లాకు ఇదివరకే రెండు మంత్రి పదవులు ఉన్నవని, తుదివరకు ఆయన పేరు ఎలా నెగ్గుతుందని అనుకున్నారు. అయితే ముఖ్యమంత్రి అదిలాబాద్, కృష్ణా జిల్లాలకు (పతిభ ననుసరించి మూడేసి మంత్రి పదవులు ఇవ్వడానికి వెనుదీయలేదంటున్నారు.

ఇదివరకు నలుగురే హరిజన మంత్రులు ఉంటే ఇప్పుడు అయిదు అయ్యారు. ఒకే ముస్లిం మంత్రి ఉండగా ఈసారి ఇద్దరు ముస్లిం మంత్రులు అయ్యారు. వెనుకబడిన జాతులవారికి (పాతినిధ్యం పెరిగింది. యాభయి శాతం ఈ వర్గాలకు స్థానం వచ్చింది. (పధాన మంత్రి పెట్టిన సూత్రాలను ముఖ్యమంత్రి అమలు జరిపారంటున్నారు.

పశ్చిమ గోదావరి, గుంటూరు, వరంగల్, చిత్తూరు జిల్లాలకు వీలువెంట (పాతినిధ్యం వస్తుంది. అక్కడ కూడా యువకులు, ఉత్సాహవంతులు, అనుభవజ్ఞులను చూసి మంత్రి పదవుల ఇస్తారనుకుంటున్నారు.

శాసన సభాపతి పదవికి శ్రీ రంగారెడ్డి రాజీనామా ఇస్తున్నందున ఆ పదవికి ఎవరినే పూహాగానాలు బయలుదేరాయి. కొందరు శ్రీమతి భవనంజయమ్మపేర చెప్పగా, కొందరు శ్రీ ఆనగాని భగవంతరావు పేరు చెబుతున్నారు. కొందరు పశ్చిమ గోదావరి జిల్లాకు ఈ (పాతినిధ్యం వస్తే రావచ్చు అంటున్నారు. డిశంబర్‌లో జరిగే శాసన సభా సమావేశంనాటికి ఒక నిర్ణయం జరుగుతుంది. దక్షత, అనుభవం, నిగ్రహంనిష్పక్షిక (పవర్తన గల వారిని ముఖ్యమంత్రి ఆపదవికి నిర్ణయిస్తారని అంటున్నారు.

మెదక్‌జిల్లాకు శ్రీ చనిటి జగన్నాథరావు తెలంగాణా అభివృద్ధి మండలి అధ్యక్షులుగా వున్నందున మరొకరికి ఆ జిల్లా నుండిప్రాతినిధ్యం మంత్రివర్గంలో వుండదంటున్నారు. కర్నూలులో శ్రీ నరవ, నెల్లూరులో శ్రీ దశరథరామిరెడ్డి అభివృద్ధి మండలుల అధ్యక్షులుగావున్నాఆజిల్లాలనుంచి మాజీమంత్రులు శ్రీ మునుస్వామి, శ్రీ వెంకట్రామారెడ్డి మంత్రులుగా వచ్చారు. కర్నూలు జిల్లా నుంచి శ్రీ నిరిత్తి వెంకట సుబ్బయ్య శాసన మండలి అధ్యక్షులుగా వున్నారు.

కొత్తమంత్రులలో సమైక్య వాదులకు హెచ్చు (పాతినిధ్యం అనుకున్నవిధంగా లభించిందని, మాజీముఖ్యమంత్రులిద్దరి అనుచరులకు కూడా తగిన (పాతినిధ్యం ఇచ్చారని అధికారవర్గ లవారు అంటున్నారు.

కొత్త మంత్రుల పేర్లు ఒక (పధానితోనే ముఖ్యమంత్రి చర్చించారా?

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23: బుధవారంనాడు కొత్తమంత్రుల (పమాణస్వీకారం అవడంతోటే వారికి శాఖలు యిస్తారు.

ఉపముఖ్యమంత్రి మరొక మంత్రి కీర్తిశేషులవడంతో దాదాపు యాభైశాఖలు ముఖ్యమంత్రిదగ్గర వున్నాయి. ఇప్పుడు సాధారణ పరిపాలనాశాఖ (పణాళిక, పెద్దనీటిపారుదల వంటి ముఖ్యమైనవి మూడు నాలుగు వారి దగ్గర వుంచుకుని మిగతాని కొత్తమంత్రులకు యిచ్చేనూచనలు వున్నాయి. ఆర్థిక శాఖ, ఎక్సయిజుమున్నగునవి అనుభవం రుజువర్తనగల వారికి యిస్తారనుకుంటున్నారు. ఉన్నవారిశాఖలు పెద్దగామారే సూచనలు ఏమీ లేవు. ఉన్నవారిని ఉన్నట్లేవుంచే సూచనలు ఉన్నాయి. చిన్నమంత్రులలో (పతిభను, అనుభవాన్నిబట్టి పెద్దమంత్రిగా (క్రమానుగతంగా (పమోషన్‌లు కూడా లభించే అవకాశాలు లేకపోలేదు.

ముఖ్యమంత్రి కొత్త మంత్రుల పేర్లు చాలా జాగ్రత్తగా రహస్యంగా వుంచారు. (పధానమంత్రితో జాబితా యిచ్చినట్లు కన్పిస్తుంది. మిగతావారివరితోనూ చాలావరకు చెప్పనందుఏర్పా కాకతాళియంగా బయటపడిన పేర్లు తప్ప మిగతాది రహస్యంగానే వుంచారు. ముఖ్యమంత్రి నిన్న ఒక (పధానమంత్రినే కలుసుకున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్‌శర్మ తిరుపతి వెళ్ళినందున వారిని కలుసుకోవాలనుకున్నా సాధ్యపడలేదంటున్నారు. ఇదివరకు వెళ్ళినప్పుడు వారిని, కేంద్రమంత్రులు శ్రీ దీక్షిత్, శ్రీ పంత్‌లను కలుసుకున్నారు.

ఆయుధ సప్లయి పునరుద్ధరణ: అమెరికాకు భుట్టో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: పాకిస్తానుకు ఆయుధాల సరఫరాపై తాను విధించిన నిషేధం విషయమై అమెరికా పునరాలోచన జరపాలని పాకిస్తాన్ (పధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో మళ్లీ విజ్ఞప్తి చేశారు.

ఈ ఆంక్షలు ఎంతమాత్రం సమర్థనీయం కావని, సహేతుకం కావని అమెరికన్ టెలివిజన్ సంస్థకు యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అన్నారు.

పాకిస్తానుకు అమెరికన్ ఆయుధాల సరఫరా పునరుద్ధరణ వల్ల ఈ (పాంతంలో శాంతికి, అంతర్జాతీయంగా అమెరికా శ్రేయస్సుకు కూడా (పయోజనకరమని ఆయన అన్నారు.

ఈ ఆయుధ సప్లయి సమస్య "సూత్రాలకు సంబంధించినదని" "నియమ రహితం కాని" సంబంధాల పట్ల పాకిస్తానుకు విశ్వాసం కలదని భుట్టో అన్నారు.

నేడు కాకపోతే రేపైనా పాకిస్తానుకు ఆయుధ సప్లయి పునరుద్ధరణలో గల విజ్ఞతను అమెరికా తెలుసుకొనగలదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ పట్ల అమెరికా విధానంలో మార్పు ఏమీ లేదని భుట్టో వాదిస్తూ వ్యవస్థీకృతమైన (పజాస్వామ్య దేశాల ముఖ్యంగా అగ్ర రాజ్యాల విధానాలో మార్పు లేదన్నారు.

ఒక్క ఆఫ్ఘనిస్తాన్‌తోనే పాకిస్తానుకు సత్సంబంధాలు లేవని భుట్టో సూచించారు.

తాము అనుసరిస్తున్న విధానం దీర్ఘకాలంలో తమ దేశానికి హానికరమని ఆఫ్ఘనిస్తాన్ నాయకులు నేడు కాకపోతే రేపైనా గుర్తించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

భారత—పాకిస్తాన్ సంబంధాల గురించి భుట్టో (పస్తావిస్తూ, 1971 యుద్ధానంతరం యీ సంబంధాలలో కొత్త మలుపు ఏర్పడిందని, సిమ్లా ఒప్పందం కుదిరిందని, దీనిని ఉభయ దేశాలు మామూలు సంబంధాల పునరుద్ధరణకు ఒక్కొక్క అడుగే ముందుకు వేయవలసి ఉన్నదని అన్నారు.

అయితే భారత్ ఎరిసిన అణుశక్తి పరీక్ష తీవ్ర విఘాతం కలిగించిందని, ఇది భారత్‌తో పాకిస్తాన్ శక్తి తులాభారం కాలేని పరిస్థితిని కల్పించిందని, భుట్టో అన్నారు. పాకిస్తాన్ తన భద్రతకై పరిశీలించవలసిన మారిన చర్యలు చాలా కలవని, ఈ విషయమై పాక్ తన చర్య (పారంభించిందని, భారత్‌తో చర్చలు పునరుద్ధరించిందని ఆయన అన్నారు.

—:o:—

అక్రమరవాణా అవుతున్న 102 బస్తాల బియ్యం పట్టివేత

(ఆంధ్రపత్రిక (పతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23: తనిఖీ నాడుకు 102 బస్తాల బియ్యాన్ని దొంగ రవాణా చేస్తున్న ఒక లారీని చిత్తూరుజిల్లాలోని వేపగుంటలో సెప్టెంబరు 16న పోలీసులు పట్టుకున్నారు. లారీని, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసుపెట్టారు.

దొంగకార్డులు పట్టివేత

సెప్టెంబరు 17న నిఘా అధికారులు ఎడిబజారులోని మహమ్మద్‌బీ అనే మహిళ గృహంపై దాడి జరిపి 16 రేషన్ కార్డులను పట్టుకున్నారు. ఆమెను అరెస్ట్ చేసి కేసు పెట్టారు.

మొజాంబిక్‌లో తాత్కాలిక (పభుత్వం ఏర్పాటు

లురెంకో మార్కెస్, సెప్టెంబరు 23: మొజాంబిక్‌లో గెరిల్లా ఉద్యమానికి చెందిన 'ఫ్రెలిమో సంస్థ' నాయకత్వాన నిన్న తాత్కాలిక (పభుత్వం ఏర్పాటయింది.

(పధానమంత్రిగా జాక్వీయ్ చిసానో (పమాణ స్వీకారం చేశాలు. (ఫెలిమో సంస్థ ఆరుగురు మంత్రులను, పోర్చుగీస్ కమిషనర్ ముగ్గురు మంత్రులను నియమించారు.

(ఫెలిమో ఉద్యమ సంస్థకు సమోరామాషెల్ అధ్యక్షుడు తమ ఏడుగురు మంత్రులను ఈయనే నియమించారు.

మంత్రుల (పమాణ స్వీకారోత్సవంలో గవర్నర్ జనరల్ అడ్మిరల్ (కెస్సా మాట్లాడుతూ మొజాంబిక్‌లోని ఆఫ్రికన్లు, శ్వేత జాతీయులు సమైక్యంగా దేశాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

గోదావరి రైలు - రోడ్ వంతెనపై రాకపోకలు: వచ్చే నెల (పారంభం

ఏలూరు, సెప్టెంబరు 23: రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు, రాజమండ్రిలో నిర్మించబడుతున్న రైలు, రోడ్డు వంతెన పూర్తికావస్తున్నదని చెప్పారు. ఈ వంతెన రాకపోకలకు వచ్చే నెల తెరవబడుతుంది.

ఏలూరు—కైకలూరు మధ్య దూరాన్ని 32 మైళ్లు తగ్గించడానికి వీలు చేసే పెద ఎడ్లగాడి వద్ద వంతెన డిశంబరు నాటికి పూర్తి అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలన కాలంలో మునిసిపాలిటీలకు నిర్వహణ చర్యలు అప్పగించబడిన రోడ్డుకు, మునిసిపాలిటీ వారి ఆర్థిక స్థితి దృష్ట్యా (పభుత్వం స్వీకరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

చట్నూరు—ఏలూరు మధ్య జాతీయ రహదారిని కలిపే బైపాస్ రోడ్ నిర్మాణం పథకం అయిదవ (పణాళికలో చేపట్టబడ్డదని శ్రీ వెంకటరావు తెలిపారు.

అంతకిముందు శ్రీ వెంకటరావు నూజివీడు తాలూకా వేలేరు వద్ద, 5 ఏండ్లపాటు (పజల చేతనే నిర్వహించబడే హైస్కూలు భవనానికి (పారంభోత్సవం చేశారు.

బుధగ్రహం దక్షిణధృవం ఫొటోలు: మారినర్ రోదసీ నౌకనుంచి (పసారం

పసడేనా, కాలిఫోర్నియా, సెప్టెంబరు23: అమెరికా కొంతకాలం క్రితం (పయోగించిన మారినర్—10 రోదసీ నవుక మొన్న బుధగ్రహం సమీపంగా రెండవసారిగా (పయాణం చేసి బుధగ్రహం దక్షిణ ధృవం ఫోటోలను భూమిపైకి (పసారంచేసింది. మారినర్—10 పంపిన ఫోటోలను చూసి ఇక్కడి రోదసీ పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు పులకించిపోయారు. మారినర్—10 మొదటిసారిగా గతమార్చిలో బుధగ్రహం ఫోటోలను భూమిపైకి (పసారం చేసింది. బుధగ్రహం ఫోటోలు శాస్త్రవేత్తలకు లభించడం అదే మొదటిసారి. మారినర్—10 సూర్యగ్రహం చుట్టూ పరిభ్రమిస్తూ మొన్న రెండోసారిగా బుధ గ్రహం సమీపానికి వెళ్లింది.

50500 కిలోమీటర్ల దూరంనుంచి ఫోటోలు తీసి పంపింది. వివిధ వ్యాసార్థాలలో వున్న బిలాలు, మైలు ఎత్తువున్న బ్రహ్మాండమయిన పర్వత శ్రేణులు బుధగ్రహంలో వున్నట్లు ఈఫోటోలుమూలంగా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. మారినర్ ఇప్పటివరకు బుధగ్రహంలో 40 శాతం (పాంతాన్ని ఫోటో తీసింది. తాము తిరిగి ఈ ఉపగ్రహాన్ని సూర్య కక్ష్యలోనికి పంపించి వచ్చే మార్చిలో బుధగ్రహం చేరువకు తీసుకొని రాగలమని శాస్త్రవేత్తలు గట్టి నమ్మకంతో వున్నారు. ఈసారి గ్రహంలో చీకటిగా వుండే (పాంతం విశేషాలను మారినర్ ఫోటో తీయవచ్చునను కుంటున్నారు.

బస్సు (పమాదంలో నలుగురి మృతి

కొట్టాయం, సెప్టెంబరు 23: ఇక్కడకు 40 కి. మీ. కంజీరవల్లివద్ద గతరాత్రి జరిగిన బస్సు (పమాదంలో నలుగురు మరణించారు. ఇద్దరు బాలలు సహా ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. గాయాలతో ఒక స్త్రీ ఆసుపత్రిలో మరణించింది.

హిప్పియిజం

మక్కువలేని వావలా.....గమ్యమెరుగని జీవితం జీవించాలనుకోవడం.....వెర్రితనం. విన్న నమ్ముకున్న నీవారిని ఉద్ధరించాలంటే యింకా నీ మనోవికాసాన్ని పెంపొందించుకోవాలంటే (వాయండి. ఉచిత (పతులకు: పి.బి. 1588, సికింద్రాబాద్—500003.

భారత (పభుత్వము
స్టేషనరీ ఆఫీసు,
కలకత్తా—1.

1975—76 సం. నకు యీ క్రింద పుదహరించిన తరగతులకు చెందిన స్టేషనరీ స్టోర్సు సప్లయిదారులకు రాష్ట్రపతి తరపున పిలువబడిన సెండర్లను డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేషనరీ ఆఫీసు, 3. చర్చి రోడు, కలకత్తా—1 వారిచే కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ (పతి దాని ఎదురుగా చూపబడినది. మొత్తం ఎస్టిమేటు విలువ రూ. 2.96. కోట్లు.

1. కార్బన్ పేపర్లు (4 సెట్లు) రూ. 67,00,000
టి. డబ్ల్యు.రిబ్బన్ (1 సెట్టు) రూ. 14,00,000
స్టెన్సిల్ పేపర్ (1 సెట్టు) రూ. 86,00,000

2. స్టేషనరీ స్టోర్సు ముఖ్యముగా ఇండియాలోనే తయారై యుండవలెను. అనగా పెన్సిల్ (3 సెట్టులు) పెన్ హెల్డర్సు (ఆఫీసర్లకు), పెన్ నిబ్బులు, గమ్ బాటిళ్ళు, క్లిప్‌లు, స్టేపిల్ పిన్నులు (1 సెట్టు) స్టాంపు పంచిలు, డాకెట్ పంచి, పంచింగ్ మిషన్ మరియు బుల్‌డాగ్ రకపు పేపర్ క్లిప్పులు, (1 సెట్టు) స్టాట్ పైలు స్టేటు పెన్సిళ్ళు లిక్విడ్ గమ్ /ఆఫీసుపేస్టు బుక్‌బైండింగ్ క్లాత్, గమ్ బ్రష్‌లు, స్టేషనరీ కేసు— మాపెన్ పేట్రన్, (టేసింగ్ క్లాత్, (బేసర్లు, రబ్బర్ అయిటములు, చెత్త పేపరుకు బుట్టలు (మెటల్) స్టైల్ స్టేటు, మెటల్ స్టాంపుసెట్టు, తంబ్ ఇంప్రెషన్ పాకెట్ కేసులు, పోస్టాఫీసునకు టి.ఎం. అట్టలు, ఇంకుచేయని రబ్బరుస్టాంపుపేడ్(1 సెట్టు) రూ. 79,00,000.

3. ఇంకులు కీ పీలింగు అక్కరూ. 49,00,000

4. పేకింగు సామగ్రి (2 సెట్లు) అనగా పెట్టెలు కట్టు వాడ (1 సెట్టు) టిన్ సీళ్ళు, వెర్‌నైట్సు, జి. ఐ. వైరు (1 సెట్టు) రూ. 50,000.

టెండరు ఫారము/ఫారముల ఖరీదు లాభముగా గాని, ఎం. ఒ. ద్వారాగాని చెల్లించవలెను.

(1) ఒక్కొక్కటి రూ. 10/—.
(2) రూ. 2 మొదలు రూ. 10 వరకు.
(3) రూ. 2 మొదలు రూ. 10 వరకు.
(4) రూ. 3 మొదలు రూ. 6 వరకు.

టెండరు ఫారము అమ్మకపు తేదీ: (1) 30—9—74 (2) ఎస్. ఒ. డి. 1—10—74., ఎస్. ఒ. ఇ. 3.10.74 ఎస్. ఒ. ఎస్. 4—10—1974 (3) 5—10—1974. (4) 7—10—74.

టెండర్లు అందుకొనబడు తేదీ: (1) ఎస్. ఒ. డి. 14.10.74 (2). ఎస్. ఒ. డి. 14.10.74 ఎస్. ఒ. ఇ. 17.10.74 ఎస్. ఒ. ఎస్. 17.10.74. (3) ఎస్. ఒ. ఎ. 1,3,4,5,5,(1) 19.10.74 ఎస్. ఒ. ఎ 7,7 (1 8,9,10 & 12, 19.10.74 (4) ఎస్. ఒ. హెచ్. 28.10.74.

గమనిక: (1) టెండరు ఫారముయొక్క డూప్లికేటు ఫారము రూ. 1 వంతున చెల్లించి పొందవచ్చును. అయితే టెండరు ఒరిజినల్ దానిలో మాత్రమే దాఖలుచేయవలయును.

2. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిద్వారా (పయత్నించినయెడల స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ యూనిట్లకు టెండరు ఫారములు వుచితముగా లభించును.

3. టెండరు ఫారములకు దరఖాస్తు చేయునపుడు ఫారములు తప్పకుండా పైన తెలుపబడిన విధమున స్టోర్సు యొక్క పరుగు నెంబరు, స్వల్ప వివరములతో గల గ్రూపు నెంబరు తెలుపవలయును.

4. రేటు కంట్రా

డీలక్సు కావలెను,
5/6 /8,
9/10
హెచ్. పి.
లిబర్టీ
టయర్ ఇంజన్లు
అమ్మబడును!
HTC
హిందుస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్
ఉమాయి కాంప్లెక్స్, రాజమండ్రి
(గుంటూరు)

ఆగస్టు నాటికి ధరలు 30 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 : 1974 ఆగస్టు చివరకు వినిమయ వస్తువుల ధరలు 30.6 శాతం పెరిగాయి. ఆగస్టు 31 నాటికి టోకుధరల సూచి 325.1 శాతం వుంది. ఆగస్టులో ముగిసిన 12 నెలల కాలంలోనూ కాయధాన్యం ధరలు 51 శాతం, పప్పుల ధరలు 37 శాతం పెరిగాయి.

శ్రీ సయ్యద్ అప్పలస్వామి జూనియర్ కాలేజీకి విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

భారత్, బ్రిటన్‌లమధ్య ఉన్నత స్థాయి చర్చ : భారత్ జరిపిన అణ్వస్త్ర పరీక్షపై

లండన్, సెప్టెంబరు 23 : ఇటీవల జెనీవాలో జరిగిన 17వ నిరాయుధీకరణ సంఘ సమావేశంలో భారత అణుశక్తి ప్రేలుడుపై బ్రిటన్ చేసిన విమర్శ సందర్భంగా భారత, బ్రిటన్‌ల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

భారత్ ప్రేలుడుపై బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ కాలఘన్ వ్రాసిన లేఖకు భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ జవాబు వ్రాసినట్లు తెలుస్తోంది. శ్రీ సింగ్ లేఖక్కడి భారత డిప్యూటీ హైకమీషనర్ శ్రీ నట్వర్ సింగ్ నిన్న విదేశాంగ కార్యాలయటనికి అంద చేశారు. ఈ లేఖలోని అంశాలు ఏమిటో తెలియలేదు కాని భారత ప్రేలుడుపై బ్రిటిష్ వ్యాఖ్యకు సంబంధించినదని విశ్వసిస్తున్నారు.

భారత అణుశక్తి ప్రేలుడుపై బ్రిటన్ మొదట చాలా జాగ్రత్తగా వ్యాఖ్యానించేసింది. బ్రిటిష్ మంత్రులు ఎవరూ సేరుగా విమర్శించలేదు.

ఈ పరీక్ష శాంతియుత ప్రయోజనాల లక్ష్యంతో జరిపినదేనని బ్రిటిష్ విదేశాంగ సహాయమంత్రి శ్రీ డేవిడ్ ఎనాల్స్‌కు అప్పటి భారత విదేశాంగ సహాయమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్ చెప్పారు. ఈ హామీని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించినట్లు అప్పుడాయన చెప్పారు. కాని నిరాయుధీకరణ సంఘ సమావేశంలో శ్రీ ఎనాల్స్ భారతదేశాన్ని విమర్శిస్తూ పరీక్ష అణ్వాయుధాల ఉత్పత్తికి దారితీయగలదన్నారు. ఆయన ఒక్క భారత అణుపరీక్షను మాత్రమే విమర్శించారు. కాని చైనా, ఫ్రాన్సు, బ్రిటన్ జరిపిన పరీక్షలను ప్రస్తావించలేదు. శ్రీ ఎనాల్స్ ప్రకటనపై భారతదేశం బ్రిటన్‌కు వివరాన్ని ఆందోళనను తెలియజేసింది.

ఈ సందర్భంగా శ్రీ స్వరన్‌సింగ్ శ్రీ కాలఘన్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

శ్రీ కాలఘన్ కూడా సమితి సమావేశంలో పాల్గొనడానికి త్వరలో న్యూయార్క్ వెళ్లనున్నందున, అక్కడ ఆయన, శ్రీ స్వరన్ సింగ్ కలిసికొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

"భూమికోసం"
చిత్రం చూసిన ప్రేక్షకుల ప్రశ్నలకు సమాధానాలుచెప్తూ మహాకవి 'శ్రీశ్రీ' భూమికోసం చిత్రంపై సమర్పించిన ప్రత్యేక రేడియోకార్యక్రమం నేటిరాత్రి 9-30గంటలకు (విజయవాడ హైదరాబాద్)లో వినండి.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి!
నరముల బలహీనతకు, శుక్లనష్టమునకు, శీఘ్రస్కలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
పెండ్లిముందు పెండ్లి తర్వాతసంప్రదించండి
డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు
గాంధినగర్, అలంకార్‌టాకీస్ ఎదుట, విజయవాడ—3 ఫోన్ : 74658.
సంప్రతించు వేళలు : ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు
(ఆదివారం ఆస్పత్రి పని చేయును.)

కాశ్మీర్‌లో కాంగ్రెస్ బలహీనపడితే ప్రమాదం : కరన్‌సింగ్ హెచ్చరిక

చండీఘర్, సెప్టెంబరు 23: జమ్మూ, కాశ్మీరు రాష్ట్ర కాంగ్రెసులో మార్పులు తెచ్చి దాన్ని బలహీనపరచడానికీరాను అంగీకరించబోనని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ మొన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

కాశ్మీర్ పీ.సీ.సీ. ప్రజాస్వామ్య, లౌకిక సూత్రాలకు ప్రతీకగా ఉన్నదని రాష్ట్ర పీ.సీ.సీ. దేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధించబడి ఉన్నదని దీన్ని బలహీనపరచితే దేశమే బలహీనపడిపోతుందని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లా, ఢిల్లీలో ప్రస్తుతం జరుపుతున్న సంభాషణలను ఆయన ప్రస్తావించి కాశ్మీరులో పదవుల పేర్లు మార్చితే తనకు అభ్యంతరం లేదని, కాని కాంగ్రెసు పార్టీకి బదులు 'నేషనల్ కాన్ఫరెన్స్'ను మాత్రమే పునరుద్ధరించాలన్న ప్రతిపాదనను తాను అంగీకరించనని చెప్పారు. పరిష్కారం విషయంలో జమ్మూ, కాశ్మీరు, లడక్ ప్రాంతాలు మూడింటికీ న్యాయం చేకూర్చాలన్నారు.

కాశ్మీరులో కాంగ్రెసుపార్టీ పటిష్టంగా ఉన్నదని, దీనికి, దేశానికి మధ్య గల సంబంధాలు బలహీనపరచరాదని కరన్‌సింగ్ పేర్కొన్నారు.

అఫ్‌జల్ బేగ్ ప్రకటన

శ్రీనగర్ : పదవుల కోసం ఆశపడి తాము ఢిల్లీలో కేంద్రనాయకులతో చర్చలు జరపడం లేదని ప్లెబిస్సైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ చెప్పారు.

ఇక్కడకు 45 కిలో మీటర్ల దూరంలో గల అనంతనాగ్‌లో నిన్న ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ కాశ్మీరు ప్రజల హక్కులను పునరుద్ధరించడమే తమ చర్చల లక్ష్యమని ఆయన తెలిపారు.

ఢిల్లీ చర్చలు ఇంకా ముగింపుకు రాలేదని, నిర్ణయాలు జరిగితే వాటిపై ప్రజల ఆమోదం కోరగలమని శ్రీ బేగ్ చెప్పారు.

షేక్ అబ్దుల్లా ఢిల్లీలో జరుపుతున్న చర్చలు ఫలించాలని తాను కోరుతున్నానని కాశ్మీరు ముఖ్యమంత్రి సయిద్ మీర్‌ఖాసిం నిన్న ఇక్కడ కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఢిల్లీలో ఈ సంభాషణలు జరుగుతున్నవన్నారు.

శాసనసభను రద్దు చేయాలన్న ప్రతిపాదనపై అందరూ కలసి నిర్ణయానికి రావలసి ఉంటుందని, కాని శాసనసభను రద్దు చేయవలసిన విపత్కర పరిస్థితులు ప్రస్తుతం లేవని ఆయన చెప్పారు.

యు. పి.లో కొన్నిచోట్ల దుకాణాల దోపిడి

ఆగ్రా, సెప్టెంబరు 23 : నిన్న ఇక్కడ ఘటియాఆజంఖాన్ ధాన్యం మార్కెట్‌లో దుకాణదారులు సరుకులేదని తెల్పే ప్రకటనలు ప్రదర్శించిన మీదట వందలాది జనంచుట్టు ముట్టారు.

కొంతమంది జనం తెరవిపుంచబడిన ఒక దుకాణాన్ని దోచుకున్నారు. సంచులలోనూ డబ్బాలలోనూ ఉన్ననాలుగు క్వింటాళ్ళ గోధుమను అపహరించారు.

పోలీసులు జోక్యం చేసుకొనడానికి ప్రయత్నించగా జనం వారిపై రాళ్ళు రువ్వారు. అదనపు పోలీసు దళాలు వచ్చిన తరువాతగాని జనం చెదరిపోలేదు.

ఈ సంఘటన తటస్థించిన దరిమిలా ఘటియా ఆజంఖాన్ మార్కెట్‌లోని దుకాణదారులు కొన్ని గంటలసేపు దుకాణాలను మూసివేశారు.

ఫిరోజాబాద్‌లో మొన్న కనీసం మూడు చోట్ల ధాన్యం దోపిళ్ళు జరిగినట్లు వార్తలు అందాయి.

మధుమతి, చెమ్మీన్ చిత్రాలకు సంగీతం అందించిన సలీల్‌చౌధురి మధురసంగీతం వినండి!
చైర్మన్ చలమయ్య

రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీ బి. నారాయణగుప్త గారి తోడ్పాటుతో "మూల్యాంక పద్ధతి" అదనంగా చేర్చబడిన "గైడ్స్"
శ్రీ గిరిజా గైడ్స్
3, 4, 5 తరగతులకు చాల మంచివి!
ప్రతి గైడు నందు సోషల్ రికార్డుతోసహా అన్ని సబ్జక్టులు పొందుపరచబడినవి!
రచన: శ్రీ బి. శోభనాచలం
ప్రచురణ:
శ్రీ గిరిజా పబ్లికేషన్స్,
మెయిన్ బజార్, విజయవాడ-1.

శ్రీ సుబ్రమణ్యస్వామి దేవస్థానం
తిరుత్తణి, తమిళనాడు.
శ్రీవారి కళ్యాణ ఉత్సవ ఉభయము ప్రారంభోత్సవము
29-9-74 తేది ఉదయము 9 గంటలకు
భక్తులయొక్క ప్రార్థనలు నెరవేర్చుటకుగాను ఈ దేవస్థానములో శ్రీవారి కళ్యాణ ఉత్సవము ఉభయముగా జరిపించ నిశ్చయించి 29-9-74 తేది ప్రారంభోత్సవము జరుగుచున్నది. సువైభవమునకు భక్తులు విచ్చేసి శ్రీవారి కృపాకటాక్షమునకు పాత్రులగు గోరుచున్నాము.
భక్తులు శ్రీవారికి కళ్యాణ ఉత్సవము చేయుటకు కట్టుం 250-00 రూపాయలు ఒక వారము ముందుగా దేవస్థానంలో చెల్లించి, కళ్యాణ ఉత్సవము శ్రీవారికి చేయవచ్చును.
నిర్వాహక అధికారి.

బొంబాయిలో ఇటీవల ఐస్‌కంటాక్స్ శాఖవారు స్వాధీనం చేసుకొన్న లక్షలు ఖరీదుచేసే బంగారపు ఇటుకలు, బస్తాలకొలదీ నాణెములు.

రాయలసీమలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలు: భుజంగరావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23: కర్నూలు, కడప, నెల్లూరులలో యీ విద్యా సంవత్సరంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రాలను ప్రారంభించవలసిందిగా శాసనమండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు నిన్న విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు.

రాయలసీమలో ఉన్నత విద్యావ్యాప్తికి 8 లక్షల రుపాయలు ఖర్చుపెట్టడానికి రాయలసీమ అభివృద్ధి సంస్థ సిద్ధంగా ఉన్నట్లు కూడ ఆయన తెలిపారు.

కడపలో నెలకొల్పదలచిన పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రం నిధులను యితర పనులకు మళ్లించటం పట్ల శ్రీ భుజంగరావు నిరసన తెలిపారు.

వర్ధమాన దేశాలకు అధిక సహాయం : ప్రపంచ బ్యాంకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 : ఇప్పటి నుంచి 1980 వరకు అత్యధిక వర్ధమాన దేశాలలో అభివృద్ధి స్తంభించి పోవడంగాని, అతి తక్కువ అభివృద్ధి జరగడంగాని జరుగుతుందని ప్రపంచ బ్యాంకు వార్షిక నివేదికలో పేర్కొంది. ఈ నివేదికను నేడు విడుదల చేశారు.

ప్రపంచ ఆర్థిక సంబంధాలలో ఏర్పడిన సంక్లిష్ట ప్రభావాన్ని వివరిస్తూ వర్ధమాన దేశాలకు తమ వనరుల కాక 1974లో సుమారు 260 కోట్ల డాలర్ల అదనపు దీర్ఘకాలిక బులు పెట్టబడి, 75లో 680 కోట్ల డాలర్ల పెట్టుబడి అవసరమని బ్యాంకు తెలియజేసింది. దీర్ఘకాలిక పెట్టుబడులు 76లో 1060 కోట్ల డాలర్ల నుంచి 80లో 2750 కోట్ల డాలర్లకు పెరగవలసి ఉంటుంది.

వర్ధమాన దేశాలకు స్వల్పవ్యవధి ఋణాల క్రింద చెల్లించవలసిన మొత్తంలో 35 శాతం భర్తీ కావడానికేకాక, దీర్ఘకాల పర్దుబాట్లకు కూడా ఈ దేశాలకు అదనపు పెట్టుబడి అవసరమని యీ నివేదికలో పేర్కొన్నారు.

పెక్కు వర్ధమాన దేశాలు పెట్రోల్ కొరతలతోపాటు ఎరువులు, ఆహార ధాన్యాలలో తీవ్రకొరతలను ఎదుర్కొనవలసి ఉన్నదని, వీటి కొనుగోలు ఈ దేశాలు హెచ్చుగా విదేశ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయవలసి ఉన్నదని పేర్కొన్నారు.

ప్రపంచ దేశాలు భారీ ఎత్తున సహాయం చేయకపోతే, దాదాపు 80 కోట్ల మంది ప్రజల జీవన పరిస్థితులలో మరో దశాబ్దంపాటు మార్పు ఉండదనీ, మరికొన్ని కోట్లమంది పరిస్థితి నామమాత్రంగా మెరుగు కాగలదనీ నివేదికలో పేర్కొన్నారు.

పేదదేశాల ఆర్థికాభివృద్ధి దెబ్బతింటున్న తీరును వివరిస్తూ, అభివృద్ధి దేశాలలో పెట్రోలియం, ఖనిజాల వినియోగ దేశాలు మినహా మిగిలిన దేశాలు దిగుమతులు అభివృద్ధి దశాబ్దిలో లక్ష్యంగా నిర్ణయించిన ఆదాయం అభివృద్ధిని సాధించలేవని, ఈ దశాలకు నిదేశాల సంపదిమ్మటో లగినంత హెచ్చుగా సహాయం లేకపోతే వాణిజ్యమాత్రపు అభివృద్ధి రేట్లను కూడా సాధించలేవని ప్రపంచబ్యాంకు హెచ్చరించింది.

వర్ధమాన దేశాలు అధిక సహాయం చేయాలని తమ సభ్యదేశాలకు ముందు బ్యాంకు విజ్ఞప్తి చేస్తూ, పేదదేశాలకు మరింత సహాయం పెరగాలని సూచించింది.

పేద దేశాలలో అధికోత్పత్తిని సాధించడానికి వీలుగా బ్యాంకు ఆర్థిక సహాయం చేయగలదని పేర్కొంటూ, ముఖ్యంగా సన్నకారు రైతులు, భూమిలేని వారి పరిస్థితులు మెరుగు కావడానికి ఉద్దేశించిన గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులకు బ్యాంకు మద్దతు ఇవ్వగలదని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి భూసంస్కరణలు అవసరమని కూడా పేర్కొంది.

భారతదేశానికి బ్యాంకు సహాయాన్ని ప్రస్తావించి, 74లో ఈ సహాయం 44.2 కోట్ల డాలర్లు అని పేర్కొన్నారు. 1974 జూన్ వరకు ప్రపంచ బ్యాంకు ద్వారా భారత దేశానికి మొత్తం 413.7 కోట్ల డాలర్ల సహాయం అందింది.

—:o:—

వెండి ధర

సెప్టెంబరు 23:

హైదరాబాద్ మార్కెట్

వెండి 1 కిలో	రు.	965—00
" 10 గ్రాములు	రు.	10—50

4 రోజులలో రు 70,114-00 వసూలు చేసి
విడుదలైన అన్నికేంద్రాలలో ప్రేక్షకులతో దిగ్విజయంగా ప్రదర్శింపబడుచున్నది
సర్వశ్రీ యన్.టి.రామారావు నటించిన N.A.T. వారి ప్రప్రథమ చిత్రం
విజయోస్తు
పచ్చనోట్లయ్య
దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు

సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్
SILVER PRINCE STAINLESS
సిల్వర్ ప్రిన్స్
కొరకు చేసుకొన్న ప్రతినాలి
ఆనందానుభూతినిచ్చేందుకు

ఫ్యూయల్ ఇంజక్షన్ పంపు మీ యొక్క ఇంజను హృదయం

దీనిని పూర్తిగా అసలైన మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ కాంపోనెంట్స్‌తో సురక్షితముగా నుంచండి
ఎలిమెంట్ | డెలివరీ వాల్వ్ | నాజిల్ | ఫిల్టర్
MICO
LICENCE BOSCH
అనుమతింపబడిన విక్రేత :
శ్రీ అరుణా ఆటోమొబైల్స్
సరస్వతీ పార్కు దగ్గర దాబా గార్డెన్స్
విశాఖపట్నం-4 65
SISTA'S-MICO-321 5 TEL

23% వడ్డీ గడించండి
ఏబీబీవారి విశిష్టమైన ధ్వంద్వ పొదుపు పథకం
కోరిన దానిని ఎన్నుకోండి!

డిపాజిట్ కాలం (మాసములలో)	వడ్డీ% సాలుకు (సుమారుగా)
181 ...	23
157 ...	20.5
121 ...	17

డిపాజిట్ కాలం (మాసములలో)	వడ్డీ% సాలుకు (సుమారుగా)
85 ...	14.5
62 ...	13
37 ...	10.3

మీకు సమీపంలోగల ఏబీబీ బ్రాంచిలో సంప్రదించండి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు
IOB
FDS IOB 2078 TEL

వంకి తగిలే క్రిమి మరియు బూజు సంబంధమైనతెగుళ్ళను నిర్మూలించండి
అధిక దిగుబడినిచ్చే IR-8, పద్మ మరియు జయ లాంటి సరికొత్త వరి రకాలు క్రిమి మరియు బూజు తెగుళ్ళకు సులువుగా గురి కాగలవని తెలుసుకొన బడింది.
అధికంగా వరి పండించడానికి మనదేశం చేస్తున్న భగీరథ ప్రయత్నానికి ఇది తీరని ఆటంకం. మా పరిశోధనా లాబొరేటరీలో అభివృద్ధి పరచబడిన "సైహెక్సాటిన్ మరియు ఆరియోఫంగిన్" అను క్రిమి మరియు బూజు సంబంధమైన జాడ్యమును నిరోధించి వరి పిత్తనాలకు, మొక్కలకు సంపూర్ణమైన రక్షణ విప్పగలవు. వాటిని ఉపయోగించడం చాలా తేలిక.
విత్తనాలను నాట్లకు ముందు "సైహెక్సాటిన్ మరియు ఆరియోఫంగిన్" సొల్యూషన్‌లో నానబెట్టండి. నాటే టప్పుడు నారుపైన, అడుగున మొక్కలు పెరిగే సమయంలో అనువైన స్ప్రే చెయ్యండి.
ఇది చాలా సులభమైనది, పొదుపైనది మరియు చాలా దయకమైనదని అనేక ప్రయోగాత్మకమైన వ్యవసాయ క్షేత్రాలలో వాడి బుజువు చేయబడినది.
ఇతర వివరాలకు ఈ క్రింది ఎడ్రసుకు వ్రాయండి:
HAI INDUSTRIAL ANTIBIOTICS LTD.
హిందూస్థాన్ యాంటిబయొటిక్స్ లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ) పింప్రి-పూనా-18.
ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు: M/s ఉషా అగ్రో కెమికల్స్, ఏలూరు రోడ్, విజయవాడ-1

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.